జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 91 | హైదరాబాద్, జనవరి 22 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# మళ్లీ రిజిస్ట్రేషన్ చార్జీలబాదుడు ..!

## ఫిబ్రవరి 1నుండే అమలు..!

హైదరాబాద్ : తెలంగాణా ప్రభుత్వం భూములు, ఆస్తుల కొనుగోలు దారులకు షాకింగ్ న్యూస్ చెప్పింది. భూముల ధరల మార్కెట్ విలువ పెంపు గుడ్ న్యూస్ అని భావించినా అందుకు తగ్గట్టు పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీల బాదుడు కొనుగోలుదారులకు బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు మళ్లీ పెరగనున్నాయి. వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల మూల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా రంగంలోకి దిగుతుంది. ఐదు నెలల చిన్నారికి వెంటనే చేయాల్సిన ఓపెన్ హార్ట్ సర్జరీకి మీ సహాయం కావాలి ఫిబ్రవరి 1 నుంచి కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రానున్నట్టు సమాచారం. గతేడాది భూముల మార్కెట్ విలువను పెంచిన సర్కార్ ఏడాది గడవకముందే మరోసారి మార్కెట్ విలువను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### రిజిస్ట్రేషన్ శాఖ కీలక సమావేశం ..

ఆస్తుల విలువ పెంపుపై ప్రతిపాదనలు మార్కెట్ విలువ, వ్యవసాయేతర ఆస్తుల విలువ పెంపుపై రిజిస్ట్రేషన్ శాఖ గురువారం కీలక సమావేశం నిర్వహించింది. మార్కెట్ విలువలను ఏ మేరకు సవరించాలనే అంశంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ శేషాద్రి, జిల్లా రిజిస్ట్రార్లతో సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించారు. ఆస్తుల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేసిన రిజిస్ట్రేషన్ శాఖ ఒకట్రెండు రోజుల్లో ప్రతిపాదనలు ఖరారు చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు మార్కెట్ విలువను సవరించి అమలు చేయనున్నట్లు సమాచారం. ఆస్తుల విలువ పెంపుపై ప్రతిపాదనలు రిజిస్ట్రేషన్ చార్జీల బాదుడు కోసమే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థలాలు, పొలాలు, అపార్ట్ మెంట్ ల మార్కెట్ విలువ పెంపుపై నిర్ణయం ప్రాథమిక సమాచారం ప్రకారం వ్యవసాయ భూముల మార్కెట్ విలువను 50 శాతం పెంచాలని భావిస్తున్నారు. ఖాళీ స్థలాల విలువను 35 శాతం, అపార్ట్‌మెంట్ల విలువ 25 శాతం పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. అదనంగా, బహిరంగ మార్కెట్‌లో విలువ ఎక్కువగా ఉన్న చోట అవసరమైనంత సర్దుబాటు చేయడానికి ఇది అవకాశాన్ని కల్పిస్తుంది. నాలుగైదు రోజుల్లో కొత్త మార్కెట్ విలువలను ఖరారు చేయాలని ఆర్డీవోల నేతృత్వంలోని కమిటీలు నిర్ణయించినట్లు సమాచారం.

### అమల్లోకి రానున్న కొత్త మార్కెట్ విలువలు

కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి ఫిబ్రవరి 1 నుంచి రానున్నట్టు సమాచారం. కొత్త మార్కెట్ విలువలు అమలులోకి వచ్చేలా వారం రోజుల్లో పెంపును వేగవంతం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిందని తెలుస్తుంది. ఇప్పటికే గతే సంవత్సరం భారీగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని పెంచారు . ఏడేళ్ల తర్వాత ప్రభుత్వం గతేడాది వ్యవసాయం, వ్యవసాయేతర ఆస్తుల మార్కెట్ విలువతోపాటు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని పెంచింది. వ్యవసాయం మరియు వ్యవసాయేతర ఆస్తుల మూల మార్కెట్ విలువను సుమారు 20 శాతం సవరించింది. తాజాగా మళ్లీ మరోమారు సవరించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీంతో మరోమారు రిజిస్ట్రేషన్ చార్జీల వాత పెట్టనుంది . గతేడాది సవరించిన భూముల విలువ, పెరిగిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు గత ఏడాది సవరించిన భూముల విలువ, (మిగతా 3లో..)

# దేశరాజకీయాల్లో పెను సంచలనం..


## మోదీ తాజా నిర్ణయంతో పొలిటికల్ రగడ..

ఢిల్లీ: జాతీయ రాజకీయాల్లో సడన్ మార్పు వచ్చింది. అయిదు రాష్ట్రాల ఎన్నికలే జనవరి 20 దాకా దేశంలో చర్చనీయాంశంగా మారిన రాజకీయం. కానీ జనవరి 21న కేంద్రం తీసుకున్న ఓ నిర్ణయం దేశరాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతూ.. సరికొత్త వివాదాన్ని తెరమీదికి తెచ్చింది. ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద ఉన్న అమర్ జవాన్ జ్యోతిని ఎట్టకేలకు జాతీయ యుద్ధ స్మారకంలో కలిపేశారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. ఢిల్లీ ఇండియా గేట్ దగ్గర 50ఏళు ్లగా అమర జవాన్ జ్యోతి నాన్‌స్టాప్‌గా వెలుగుతుంది. అయితే



ఆ జ్యోతి ఆరిపోతుందా? జాతీయ యుద్ధ స్మారకంలో జ్యోతిని విలీనం చేయబోతున్నారా? అనే ఎన్నో అనుమానాలకు క్లారిటీ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. అమర జవాను జ్యోతి ఆర్పివేయట్లేదని స్పష్టం చేసింది. జాతీయ యుద్ధ స్మారకంలో విలీనం చేశామని చెప్పింది. "అమరజవాను జ్యోతిని పూర్తిగా ఆర్పివేయట్లేదు.. అందులో కొంత భాగాన్ని మాత్రమే తీసుకెళ్లి జాతీయ యుద్ధ స్మారకం దగ్గర ఉండే జ్యోతిలో కలిపేశామని" కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దేశ రాజధానిలోని ఇండియా గేట్ దగ్గర ఉండే ఈ జ్యోతిని ఆర్పివేసి.. 400 మీటర్ల దూరంలో ఉన్న జాతీయ యుద్ధ స్మారకం దగ్గర ఉండే జ్యోతిలో విలీనం చేశారు. ఈ రెండు జ్యోతులు నిర్విరామంగా వెలుగుతూ ఉండేలా చూడటం కష్టమనే అభిప్రాయంతో వీటిని కలపాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం.ఈ నిర్ణయం దేశ రాజకీయాలను మలుపు తిప్పబోతున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై (మిగతా 2లో..)

# హైదరాబాద్‌లో రోడ్లపైకి మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు..



హైదరాబాద్: హైదరాబాద్‌కు త్వరలో డబుల్ డెక్కర్ ఈ బస్సులు రానున్నాయి. ఇందుకు సంబంధించి సీఈఎస్ఎల్ ప్రకటన చేసింది. డిజీల్ ధర పెరుగుదల, కాలుష్యం కారణంగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలిని ప్రభుత్వం సూచిస్తుంది. ఆ దిశగా ప్రభుత్వరంగ కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సీఈఎస్ఎల్) 5,580 ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సంబంధించి 5,500 కోట్ల విలువైన భారీ టెండర్‌ను ప్రకటించింది. ఇందులో 130 డబుల్ డెక్కర్ బస్సులు ఉన్నాయి. తొలి దశలో హైదరాబాద్, బెంగళూరు, సూరత్, కోల్‌కతా పట్టణాలకు ఈ ఏడాది జూలై నాటికే ఈ%--%బస్సులు అందుబాటులోకి వస్తాయని సీఈఎస్ఎల్ పేర్కొంది. ప్రపంచంలో ఇదే అతిపెద్ద పథకమని సీఈఎస్ఎల్ ఎండీ, సీఈవో మహువా ఆచార్య చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల ఈ%--%బస్సుల లక్ష్యాల సాధనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. కర్బన ఉద్గారాల్లో భారత్‌ను తటస్థంగా సున్నా స్థాయికి చేర్చే లక్ష్యానికి ఇది తోడ్పడుతుందని సీఈఎస్ఎల్ తెలిపింది. హైదరాబాద్?లో డబుల్ డెక్కర్ బస్సులు నడిపించాలంటూ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను ఓ నెటిజన్ ట్విట్టర్?లో కోరగా.. వెంటనే ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని దృష్టికి కేటీఆర్ తీసుకెళ్లారు. ఈ మేరకు డబుల్ డెక్కర్ బస్సులు కొనేందుకు ఆర్టీసీ టెండర్లను ఆహ్వానించింది. ఆ తర్వాత పలు కారణాల వల్ల ఇదీ సాధ్యం కాలేదు. సీఈఎస్ఎల్ సంస్థ దాదాపు 130 డబుల్ డెక్కర్ బస్సులు కొనుగోలు చేయడంతో హైదరాబాద్?లో డబుల్ డెక్కర్ బస్సులు తిరగనున్నాయి.

## సీఎం కేసీఆర్ కు రేవంత్ బహిరంగ లేఖ



హైదరాబాద్ : సీఎం కేసీఆర్ కు బహిరంగ లేఖ రాశారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. మిర్చి రైతులకు ఎకరాకు 50 వేలు.. మిగతా పంటలకు ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల్లో ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయి దాదాపు 8,633 కోట్ల నష్టం వచ్చిందన్న రేవంత్..ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చిన నిధులను ఏమి చేశారని ప్రశ్నించారు. వెంటనే రైతులను ఆదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతుల కోసం ప్రత్యక్ష కార్యాచరణ చేపడుతామన్నారు రేవంత్ రెడ్డి..

## వారం రోజుల్లో ఫీవర్ సర్వే పూర్తి



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఫీవర్ సర్వే కొనసాగుతోంది. ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. సర్వేలో ఆరోగ్య సిబ్బంది సహా మున్సిపల్, పంచాయతీ అధికారులు పాల్గొంటున్నారు . కరోనా లక్షణాలు ఉన్నవారికి హోం ఐసోలేషన్ కిట్లు ఇస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని రోజూ మానిటర్ చేయనున్నారు. అవసరమైతే సమీప ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్నారు. రాష్ట్రంలో 2 కోట్ల టెస్టింగ్ కిట్లు, కోటి హోం ఐసోలేషన్ కిట్లు సిద్ధంగా ఉన్నాయంది ప్రభుత్వం. ప్రభుత్వ సూచనతో ఫీవర్ సర్వేలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బస్తీ దవాఖానల్లో టెస్టింగ్ కిట్లను ఇప్పటికే పంపిణీ చేసింది ఆరోగ్యశాఖ. ఒక్కో టీంలో ఆశా వర్కర్, పంచాయితీ సిబ్బంది ఉన్నారు. (మిగతా 2లో..)

# ప్రపంచాన్ని చుట్టొచ్చిన అతి చిన్న పైలట్

బ్రిటన్ : ప్రపంచాన్ని చుట్టిరావడం ఆశామాషి విషయం కాదు. అటువంటిది ఒక 19 ఏళ్ల అమ్మాయి ఒంటరిగా యావత్ లోకాన్ని చుట్టేసింది. బెల్జియన్ మరియు బ్రిటీష్ జాతీయతను కలిగి ఉన్న రూథర్‌ఫోర్డ్ ప్రపంచాన్ని చుట్టేయాలని అనుకుంది. పైగా తను పైలట్ కూడా కావడంతో ఆ నిర్ణయం ఇంకా బలపడింది. తల్లిదండ్రులు కూడా పైలట్లు కావడంతో కూతురి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు. జారా తండ్రి బ్రిటన్ వైమానిక దళంలో పనిచేస్తున్నాడు. ఆయన ధైర్యాన్ని పుణికిపుచ్చుకున్న జారా.. ఐదు నెలల క్రితం ఆగస్టు 18, 2021న తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది.



తాజాగా గురువారం జారా.. బెల్జియన్ పట్టణం కోర్ట్రిజ్క్ వెలుపల ఉన్న ఎయిర్‌ఫీల్డ్‌లో ల్యాండ్ అయింది. చిన్న వయసులోనే ప్రపంచాన్ని చుట్టి రావాలనే తన ఆశను నిజం చేసుకొని.. ఇప్పుడు రికార్డ్ సృష్టించడమే తరువాయిగా సిద్దంగా ఉంది. ఈ ప్రయాణంలో తాను ఎదుర్కొన్న కష్టాల గురించి, పొందిన అనుభూతి గురించి పంచుకుంది. తాను మళ్లీ ఇక్కడకు తిరిగి రావడం వింతగా ఉందని జారా అన్నారు. 'నేను ఈ ప్రయాణంలో దాదాపు 30 దేశాలు తిరిగాను. రష్యా, సైబీరియా ప్రాంతాలలో నా ప్రయాణం చాలా భయంకరమైనది భావిస్తాను. అక్కడ కొన్ని ప్రాంతాలలో ఉష్ణోగ్రత మైనస్ 30 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదైంది. నా ప్రయాణంలో మనుషులను చూడకుండా వందల కిలోమీటర్లు ప్రయాణించాను. కరెంటు తీగలు లేవు, రోడ్లు లేవు, మనుషులు లేరు. రష్యన్ తూర్పు తీరప్రాంత పట్టణమైన అయాన్‌లో నవంబర్‌లో నా ప్రయాణం మూడు వారాల పాటు ఆగిపోయింది. అక్కడ వాతావరణం కారణంగా నా జర్నీకి అంతరాయం ఏర్పడింది' అని జారా తెలిపింది. జారా కేవలం 325 కిలోగ్రాముల షార్క్ సింగిల్ ప్రొపెల్లర్ విమానంలో ప్రపంచాన్ని నావిగేట్ చేసింది.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్సీ మధు ని కలిసిన శీలం దంపతులు





మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర రైతు సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాదులో ఈరోజు మధిరకు చెందిన భరత్ విద్యా సంస్థల అధినేత, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం వెంకటరెడ్డి విద్యా లత దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పి నూతన సంవత్సర డైరీని అందజేశారు. అదే విధంగా ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేసిన తాతా మధు ని సైతం కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

## మళ్ళీ రిజిస్ట్రేషన్ చార్జీలబాదుడు ..!

(మొదటి పేజీ తరువాయి)

పెరిగిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు గతేడాది జూలై 22 నుంచి అమల్లోకి వచ్చాయి. వ్యవసాయ భూమి కనీస ధర ఎకరాకు రూ.75వేలుగా ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా ఖాళీ స్థలం కనీస ధర రూ. 200గా నిర్ణయించారు. వాటి విలువను కూడా 50 శాతం, 40 శాతం, 30 శాతం మేర పెంచింది. అపార్ట్‌మెంట్ల ధరల్లో చదరపు అడుగు కనీస ధర రూ.వెయ్యిగా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కనిష్టంగా 20 నుంచి గరిష్టంగా 30 శాతానికి పెంచారు. దీంతోపాటు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల విలువను ప్రభుత్వం పెంచింది. ఇప్పుడు మళ్ళీ మరోమారు మార్కెట్ విలువ పెంపు పేరుతో బాదుడుకు రంగం సిద్ధం చేసింది.

## ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ గౌతమ్



ఎర్రుపాలెం జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా మండల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. అనంతరం జమలాపురం గ్రామంలోని రైతు వేదిక లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలు పలు సమస్యలను విన్నవించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటి జ్వరం సర్వే లో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా జ్వరం జలుబు దగ్గు ఒళ్ళు నొప్పులు ఉన్నవారిని కరోనా పరీక్షలు చేయించుకొని సూచనలు ఇచ్చారు. గ్రామ సర్పంచ్ మూల్పూరి స్వప్న ని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు కూలీలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాలతి, వైరా ఏసిపి స్నేహ మెహ్రా, మధిర సిఐ ఓ మురళి, సంబంధిత అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుని కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం



తల్లాడ, జనవరి 21 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పులబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం మల్లారం గ్రామం ఎస్సీ కాలనీలో మేడి రాజశేఖర్ (దివ్యాంగుడు) ఇల్లు రెండు రోజుల క్రితం కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయినది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ లయన్స్ క్లబ్ వారు స్పందించి రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ దివ్యాంగులు అయిన మేడి రాజశేఖర్ భార్య భర్తలు వారు చాలా పేదవారు వారికి తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఈ ఆర్థిక సహాయం చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేమిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, లయన్ మిత్రులు ఎర్రి నరసింహారావు పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్తగా 4,416 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కోవిడ్ పాజిటివ్ కేసులు రోజువారీగా వేల సంఖ్యలోనే నమోదవుతున్నాయి. శుక్రవారం రోజు తెలంగాణలో కొత్తగా 4,416 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. కరోనా వల్ల ఇవాళ ఇద్దరు మృతి చెందారని అధికారులు తెలిపారు. తెలంగాణలో మొత్తం 7,26,819 కరోనా కేసులు నమోదయ్యాయి. కోవిడ్ వల్ల ఇప్పటి వరకు మొత్తం 4,069 మరణాలు నమోదయ్యాయని ప్రభుత్వం పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా 1,670 కరోనా కేసులు నమోదు అయ్యాయని వైద్య శాఖ పేర్కొంది.

# సుర్దేపల్లిలో సహకార బ్యాంకు ఆధ్వర్యంలో జప్తులు



పాలేరు జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి :,నేలకొండపల్లి:కరోనా కష్టాల్లోంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఋణ గ్రహితలకు బ్యాంక్ అధికారులు షాక్ ఇచ్చారు. రుణాలు చెల్లించాలంటూ కనికరంలేకుండా డెడ్‌లైన్ కూడా విధించకుండా ఇంటిని జప్తు చేశారు. రుణం చెల్లించకపోతే ఇంట్లో ఉన్న వస్తువులు సహితం లాక్కెళ్తామంటూ హెచ్చరిస్తూనే అన్నంత పని చేశారు. ఋణ గ్రహితల ఇళ్లకు తాళ్ల%శీ% వేయించి వారిలో భయాందోళన కలిగించారు. అప్పు తీసుకున్న జాయింట్ లయాబిలిటి గ్రూప్ సభ్యుల ఇల్లిల్లు సహకార బ్యాంక్ అధికారులు జీపుల్లో తిరుగుతూ హల్ చల్ సృష్టించారు. కనీసం భోజనం కూడా చేయకుండా ఇలా చేయడం తో ఎం జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో వారు ఉన్నారు. చంటి పిల్లలతో ఆరుబయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

వివరాల్లోకి వెళితే ఖమ్మం నేలకొండపల్లి మండలంలోని సుద్దేపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. నేలకొండపల్లి సహకార బ్యాంకులో 2017-18లో జెఎల్ జి గ్రూప్ సభ్యులు గా ఏర్పడిన వారికి నేలకొండపల్లి సహకార బ్యాక్ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేసింది. గ్రూప్ సభ్యుల సంఖ్యాని బట్టి ఒక్కొక్కరికి 20వేల రూపాయల చొప్పున అందించారు. మండలంలో వందల సంఖ్యలో ఐదుగురి సభ్యులతో ఏర్పడిన జాయింట్ లయాబిలిటి గ్రూపులకు లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలు అందించారు. అయితే 270గ్రూప్ల డబ్బులు కట్టకుండా ఉన్నట్లు తేలడంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇలా నేలకొండపల్లి మండలంలోని సర్దేపల్లి, రామచంద్రాపురం,కోరుట్ల గూడెం,బోదులబండ గ్రామాలకు చెందిన పలువురికి ఒక్కొక్కరికి ఇరవై వేల నుంచి ముప్పై వేళా వరకు డీసీసీబీ ద్వారా రుణం తీసుకున్నారు. అయితే, ఋణ గ్రహీతలు సకాలంలో రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు శుక్రవారం రుణం కింద ఇంటికి వెళ్లి ఇంటిని జప్తు చేశారు. వస్తువులను టాటా ఏస్ వాహనాల్లో వేసుకొని వెళ్లారు. ప్రతి సభ్యుల బకాయి పెరిగిందని బ్యాంకర్లు చెబుతుండగా, గ్రహీతలు మాత్రం రుణంగా ఇచ్చిన నగదు కంటే బ్యాంకు అధికారులు కమీషన్ల కింద రుణం ఇచ్చే సమయంలో తీసుకున్న వాటానే అధికంగా ఉందంటూ చెల్లింపునకు నిరాకరించారు. ప్రస్తుతం అప్పటి అధికారులు అక్కడ విధుల్లో లేరు. వారి రుణాలు మాత్రం అలాగే మిగిలి ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత పాలకవర్గం, అధికారులు రుణాల వసూళ్లకు రంగంలోకి దిగి ఋణ గ్రహీతలకు పలుమార్లు నోటీసులు ఇచ్చారు. ఇందులో కొందరు మాత్రం ఎంతోకొంత రుణం తిరిగి చెల్లించారు. పూర్తిస్థాయిలో ఏ సభ్యులు కూడా తిరిగి చెల్లించకపోవడంతో ఇళ్లు, సామగ్రిని వేలం వేయాలని బ్యాంకు అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం డీసీసీబీ నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ ఇందు, ఇతర సిబ్బంది సుద్దేపల్లికి పోలీసులతో మందీమార్బలంతో జీపుల్లో చేరుకున్నారు. రుణాలు చెల్లించాలని, లేనిఎడల ఇళ్లలోని వస్తువులను వేలం వేస్తామని, ఇళ్లకు తాళాలు వేశారు. ఇంట్లోని వస్తువులను తీసుకెళ్లారు. ఎస్సీలు కావడంతోనే అధికారులు తమతో ఇలా వ్యవహరించారని ఋణ గ్రహీతలు ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దునే అధికారులు ఇళ్లకు చేరుకొని ఇంటికి తాళం వేయడంతో చంటి పిల్లలతో ఆరుబయట ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. సీజ్ చేసిన తమ ఇంటి ముందే కుటుంబ సభ్యులు కూర్చొని ఆందోళన చేశారు. కనీసం భోజనం కూడా చేయనియలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నోటీసులను పట్టించుకోకపోవడంతోనే..

ఇదే విషయమై డీసీసీబీ నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ ఇందును లిప్రజాపాలనలి వివరణగా కోరగా అప్పు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో ఇలా చేయించాల్సి వచ్చిందని తెలిపారు. మండలంలో 270 డిపాల్టీ గ్రూపు ఉన్నాయని అన్నారు. ప్రతి జాయింట్ లయాబిలిటి గ్రూపుల్లో ఐదుగురు సభ్యులు ఉంటే లక్ష,నుంచి లక్షన్నర వరకు లోన్ ఇచ్చినట్లు వెల్లడించారు. లోన్ ఇచ్చే సమయంలోనే డిపాజిట్ కింద 50% ఉంచుకొని మిగిలిన దాన్ని ఇచ్చినట్లు తెలిపారు. వాటికి భారీగా వడ్డీ పెరిగిందన్నారు. ఈ జప్తులో ఫీల్డ్ ఆఫీసర్ గోపి రెడ్డి,జెఎల్ డీసీ రమేష్,సిబ్బంది కృష్ణవేణి,పోలీసులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వే కార్యక్రమాన్ని సమన్వయంతో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, జనవరి 21, ప్రజాపాలన :ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సర్వేను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ నగర్ లో చేపట్టిన ఆరోగ్య సర్వేలో వైద్య అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు కరోనా వైరస్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సర్వే కోసం జిల్లాలో 485 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటా సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో ఎవరికైనా జ్వరం, జలుబు ఇతర లక్షణాలు ఉన్నట్లయితే అవసరమైన మందులు అందించడంతో పాటు తగు సూచనలు చేయడం జరుగుతుందని, ఐదు రోజుల పాటు లక్షణాలు అలాగే ఉన్నట్లయితే అనవసరమైన పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచన మేరకు హోమ్ ఐసోలేషన్ కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వైరస్ నియంత్రణలో ప్రజలు సామాజిక దూరం, మాస్కు ధరింపు, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అధికార యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆరోగ్య సర్వే బృందం సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రూట్ మ్యాప్ ను సవరించాలి



వైరా ప్రజపాలన: వైరాలోని గత ఐదు రోజులుగా వైరా మున్సిపాలిటీ 10 వార్డు గండుగలపాడు గ్రామ శివారులో వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రూట్ మ్యాప్ ను సవరించాలని మహిళా రైతులు రైతులు నిరసన దీక్ష చేపట్టారు వాళ్లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లిపువ్వాళ్ళ దుర్గప్రసాద్‌లి గారు సన్న చిన్న కారు రైతులు అధికశాతం నష్టపోతున్నారని రూట్ మ్యాప్ను సవరించాలని తక్షణమే చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతు పక్షాన నిలుస్తుంది అని అన్నారు సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇంఛార్జి శీలం వెంకట నర్సిరెడ్డి మరియు జిల్లా కిసాన్ కేత్ అధ్యకులు మొక్క శేకర్ గౌడ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దోబ్బల సౌజన్య,పార్లమెంటరీ సోషియల్ మీడియా కో - ఆర్డినేటర్ గీత,జిల్లా నాయకులు పొదిలి హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్,గొల్లపూడి కృష్ణారావు,వైరా మున్సిపాలిటీ 10 వా వార్డు సభ్యులు కర్నాటి నందిని,కర్నాటి హనుమంతరావు,గొల్లముడి శ్రీదేవి, భూ నిర్వాసితులు రైతులు రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు

## కూల్చివేత ల పేరుతో గూడు చెదిరిన చిరు వ్యాపారస్తులకు ఆదుకోవాలి




వైరా : పట్టణంలో విపరీతంగా తిరిగి జనసంచారంఉన్న నిత్యం సందడిగా ఉంది ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ప్రదేశం ఇప్పుడు వెలవెలబోతూ కనబడుతున్నది. వైరా మున్సిపాలిటీ అధికారులు పట్టణ అభివృద్ధి పేరుతో చిరువ్యాపార సముదాయాలను కూల్చడం వల్ల బస్టాండ్ సెంటర్ కూరగాయల మార్కెట్ రింగ్ రోడ్డు సెంటర్లు పూర్తిగా బోసిపోయి నిర్జీవంగా కనపడుతున్నాయి గతంలో జనసంద్రంతో కిటకిటలాడుతున్న ప్రదేశాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉండేది మునిసిపాలిటీ అధికారులు చిరు వ్యాపార సముదాయాల నుంచి నాలుగు వారాలు కావస్తున్నా ఇప్పటివరకు అట్టి స్థలం ఈ విషయంలో ఓ నిర్ణయానికి రాకపోవడం చిరు వ్యాపారస్తులు సుమారు 70 మంది కుటుంబాల వారు పూర్తిగా రోడ్డున పడే పరిస్థితి మునిసిపాలిటీ అధికారులు చేసిన మున్సిపాలిటీ అభివృద్ధి పేరుతో వ్యాపార సముదాయాలను పోల్చటం బాగానే ఉంది కానీ అట్టివారికి ప్రత్యామ్నాయ మార్గం చూపడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారు వ్యాపార సముదాయాలను పొందటం వల్ల కట్టుబట్టలతో పిల్లల చేత పట్టుకొని రోడ్డు నీకే పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలములో ప్రభుత్వనాన్స్ ప్రకారం పక్కా రూమ్స్ ను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి %ఋఎఋశ్రీఋ%గోపాల్ రావు, వైరా పట్టణ కార్యదర్శి ఇ మిట్టపల్లి రాఘవరావు, వైరా మండల సహాయ కార్యదర్శి గారపాటి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు తిరుమలయ. రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు కొండ రామకృష్ణ. డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ కోరారు



ఖమ్మం : జిల్లా వైరా మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ వైరా మున్సిపాలిటీలో వెజ్ నాన్వెజ్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు మున్సిపాలిటీ అభివృద్ధికి వ్యాపారులు రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించి మునిసిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు కూరగాయల మార్కెట్ లో షాపులు కోల్పోయిన చిరువ్యాపారులకు నూతనంగా ఏర్పాటు చేసే కాంప్లెక్స్లో షాపులను కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ జైపాల్ వైస్చైర్మన్ సీతారాములు కమీషనర్ వెంకటస్వామి పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఇళ్లకు తాళాలు.. ఖమ్మం డీసీసీబీ అధికారుల అత్యుత్సాహం



ఖమ్మం: జిల్లా సహకార కేంద్ర (డీసీసీ) బ్యాంకు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. తీసుకున్న లోన్లు తిరిగి చెల్లించలేదని రైతుల ఇళ్లకు తాళం వేసి, సీజ్ చేశారు. నేలకొండపల్లి మండలం రామచంద్రాపురంలోని సహకార సంఘంలో సుర్దేపల్లి, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన కొంతమంది %జీూ+% గ్రూపుల ద్వారా ఋణాలు తీసుకున్నారు. దీనికి సంబంధించి మొత్తం 55 మంది సభ్యులు ఐదు లక్షల వరకు రుణాలు చెల్లించాల్సి ఉంది. ఇందులో కొందరు 10 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంది. అయితే డీసీసీబీ బ్యాంకు అధికారులు ఇవాళ ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అంటించారు. కరోనా పరిస్థితుల వల్ల కట్టలేకపోయమని బాధితులు చెబుతున్నారు. నోటీసులు ఇచ్చి ఏడాదైనా తీసుకున్న లోన్లు కట్టలేదంటున్నారు బ్యాంకు అధికారులు. డబ్బులు చెల్లిస్తేనే తాళాలు తీస్తామంటున్నారు.

## వారం రోజుల్లో ఫీవర్ సర్వే పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఒక టీమ్ రోజుకు 60 ఇళ్లు కవర్ చేసేలా టార్గెట్ విధించారు. లక్షణాలున్న వారికి అందించే కిట్ లో పారాసిటమాల్, యాంటీ బయోటిక్స్, మల్టీ విటమిన్ మందులు ఇస్తున్నారు. ఖైరాతాబాద్ లో జరిగిన ఫీవర్ సర్వే తీరును పరిశీలించారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ . ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. వారం రోజుల్లో ఫీవర్ సర్వే కంప్లీట్ చేస్తామన్నారు . గ్రేటర్ పరిధిలో %+ఎవీజ%, హెల్త్ డిపార్ట్మెంట్ కలిసి సర్వే చేస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఫీవర్ సర్వేకి సహకరించాలన్నారు. లక్షణాలున్న వారికి మెడిసిన్ కిట్స్ అందజేస్తామని తెలిపారు. త్వరలోనే కరోనా కేసులు తగ్గుతాయన్నారు.

# జై భీమ్

అంబేద్కర్ టీవీ ఛానల్ లో బహుజన నాయకులు అయినటువంటి అంబేద్కర్ ,పూలే , సావిత్రిబాయి పూలే ,పెరియార్ నారాయణ గురు మొదలగు సోషల్ రి ఫార్మర్స్ గురించి ప్రోగ్రాము ప్లాన్ చేద్దాం అన్న వెంటనే అనేకమంది పోగ్రామ్ పేర్ని అదేవిధంగా ప్రైజ్ మనీ కూడా సలహా ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అన్ని సలహాలు క్రోడీకరించి చివరికి ఈ పేరుని ఖరారు చేయడమైనది ""మీలో ఎవరు లెజండ్ బహుజన్? ప్రశ్న మాది.. లక్ష మీది !"

**శివ భాగ్య రావు బహుజన IRS vrs**
**చైర్మన్ అంబేద్కర్ టీవీ ఛానల్**
**స్నేహ టీవీ, national convenor PARS**


## సోడియం హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి21: మూడో దశ కరోనా విజృంభిస్తున్న తరుణంలో బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సోడియం హైపో క్లోరైడ్ ద్రవణ మిశ్రమాన్ని ట్రాక్టర్ స్పేయర్ ద్వారా చల్లించారు. సర్పంచ్ పిల్లా అనిత ఆధ్వర్యంలో గత రెండు రోజులు నుంచి గ్రామంలోని అన్ని చోట్ల మిశ్రమాన్ని చల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్యామలరావు ,గుమస్తా కాలీషా, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ , సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నిత్యావసర సరుకుల పంపిణీ వాహనాలను అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని శాసన సభ్యుల కార్యాలయం వద్ద ప్రభుత్వం అం దజేసిన నిత్యావసర సరుకుల పంపిణీ వాహనాలను కంచికచర్ల మండలానికి సంబంధించిన లబ్దిదారులకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రజలకు ఇంటివద్దకే రేషన్ సరు కులను అందజేయడానికి వాహనాలను ఏర్పాటు చే సిందని ,సరకు రవాణా దారులు బాధ్యతగా పనిచే స్తూ ప్రజల ఇంటి ముందుకు వెళ్లే రేషన్ సరుకులను అందజేయాలని సూచించారు ,అనంతరం తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి వైయ స్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే ని సరుకు రవాణాదారులు ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు సరు కు రవాణాదారులు తదితరులు పాల్గొన్నారు

## చెత్త సేకరణ రిక్షాలను అందజేసిన ఎమ్మెల్యే మొం డితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్య క్రమంలో భాగంగా నందిగామ మండలం లోని గ్రామా లకు ప్రభుత్వం అందజేసిన చెత్త సేకరణ రిక్షాలను శా సనసభ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు శు క్ర వారం గ్రీన్ అంబాసిడర్ లకు అందజేశారు. ఈ సం ద ర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య విధానంలో నూతన ఒరవడికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ,అందులో భాగంగానే జ గనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం పేరుతో నూతన పారిశుద్ధ్య విధానంపై ప్రజలకు అవగాహన కల్పించ డంతో పాటు గ్రామాలలో చెత్త సేకరణకు రిక్షాలను అందించడం జరుగుతుందన్నారు. చెత్తను ప్రజలు ఇ ష్టారీతిగా పడేయకుండా తడి, పొడి ,ప్రమాదకర చెత్త వేరువేరుగా వేయాలని ,వాటిని చెత్త రిక్షాలు వచ్చిన పుడు అందజేసి ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని రోగాలబారిన పడకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల ఎంపిపి ,వైస్ ఎం పీపీ లు ,ఎంపీడీవో ,పలు గ్రామాల సర్పంచులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా నేతల అరెస్ట్.. ఠాణాకు తరలింపు



గుడివాడ జనవరి 21 ప్రజాపాలనప్రతినిధి:గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తా రక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేయడానికి శాం తియుతంగా వెళుతున్న నిజ నిర్ధారణ కమిటీ సభ్య లు మరియు తెదేపా బృందాన్ని అడ్డుకొని అక్రమంగా పోలీసులు మధ్యలోనే ఆపిఠాణాకుతరలించారు. గుడివాడలో ఇటీవల సంక్రాంతి సంబరాల్లో జరిగినటువం టి క్యాసినో,పేకాట,కోడిపందేలు తదితర అంశాలపై ని జనిర్ధారణకమిటీ తెలియజేయడానికి బయలుదే రా రు. వీరిలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య తెదేప్షా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉ న్నారు

# దేశరాజకీయాల్లో పెను సంచలనం..

(మొదటిపేజీ తరువాయి)

విపక్షాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. ధీర సైనికుల త్యాగాలకు గుర్తుగా వెలుగుతున్న జ్యోతిని ఆర్పివేయడం బాధాకరమని విపక్ష నేతలు అంటున్నారు. కొంతమందికి దేశభక్తి, త్యాగనిరతి ఎన్నటికి అర్థం కావు.. మన సైనికుల కోసం అమర్ జవాన్ జ్యోతిని మేం మళ్లీ వెలిగిస్తామని ట్వీట్ చేశారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. ప్రభుత్వం జాతి ద్రోహానికి పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ నేత మనీష్ తివారీ ఆరోపించారు. చరిత్రను తిరగరాసే ప్రయత్నం జరుగుతోందన్నారు. అమర్ జవాన్ జ్యోతిని, జాతీయ యుద్ధ స్మారకంతో కలపడం అంటే.. చరిత్రను తుడిచిపెట్టడమే అని ఆయన ఆరోపించారు. జాతీయ యుద్ధ స్మారకాన్ని బీజేపీ నిర్మించిందని, అంత మాత్రాన అమర్ జవాన్ జ్యోతిని ఆర్పడం సరికాదు అని తివారీ పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత ప్రియాంకా చతుర్వేది తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. రెండు జ్యోతులను ఎందుకు వెలిగించలేమన్నారు. అమర జ్యోతిని ఆర్పడం.. మంచి రాజకీయాలకు సూచకం కాదు అని ఆర్జేడీ నేత మనోజ్ కుమార్ ఝా ఆరోపించారు. అమర జవాన్ జ్యోతి 1971లో జరిగిన యుద్ధం, ఇతర యుద్ధాల్లో అమరులైనవారికి శ్రద్ధాంజలి ఘటిస్తోంది, కానీ వారి పేర్లు అక్కడ లేకపోవడం విచిత్రం. ఒకటో ప్రపంచ యుద్ధంలోనూ, ఆంగ్లో–అఫ్గాన్ యుద్ధంలోనూ బ్రిటిష్ పాలకుల తరపున పోరాడిన కొందరు అమరుల పేర్లు మాత్రమే ఇండియా గేట్‌పై రాసి ఉన్నాయి. ఇది మన వలస పాలకులకు మాత్రమే ప్రతీక. 1971లోను, ఆ తర్వాత, అంతకు ముందు జరిగిన, అన్ని యుద్ధాల్లోనూ అమరులైన భారతీయ అమర వీరుల పేర్లన్నీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద ఉన్నాయి. కాబట్టి అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించే జ్యోతి జాతీయ యుద్ధ స్మారకం వద్ద ఉండటమే నిజమైన శ్రద్ధాంజలి అర్పించడం అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విపక్షాల విమర్శలతో కేంద్రం స్పష్టత ఇచ్చింది. అమర జవాన్ జ్యోతిపై అసత్య ప్రచారం జరుగుతోందని.. అందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపింది. అమర జవాన్ జ్యోతిలోని కొంత భాగాన్ని జాతీయ యుద్ధ స్మారక జ్యోతిలో కలుపుతామంది. ఇండియా గేట్ దగ్గరున్న ఈ స్మారకంపై 1971లో అమరులైన జవాన్ల పేర్లు లేవు. అయినప్పటికీ ఇక్కడ జ్యోతి వెలుగుతూ ఉండటం వారికిచ్చే నిజమైన నివాళి అనిపించుకోదు. అదే జాతీయ యుద్ధ స్మారకం దగ్గర 1971 యుద్ధ అమరులతో పాటు అనేక మంది వీర జవాన్ల పేర్లను లిఖించారు. అక్కడే ఈ జ్యోతి కూడా వెలిగితేనే వారికి నిజమైన శ్రద్ధాంజలి ఘటించినట్లు అవుతుందని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. ఇండియా గేట్ ప్రాంగణంలో 40 ఎకరాల్లో నేషనల్ వార్ మెమోరియల్ ఉంది. చక్ర వ్యూహం స్ఫూర్తితో స్మారకం నిర్మించారు. రాతి స్తంభం కింది భాగంలో జ్వాల వెలుగుతూ ఉ ంటుంది. ప్రతిష్టాత్మక యుద్ధ స్మారకం 176 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టారు. ఇండియా గేట్ ఘన వారసత్వాన్ని గౌరవిస్తూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. యుద్ధ స్మారకంలోని 16గోడలపై 25 వేల 942 మంది అమరవీరుల పేర్లు చెక్కారు. గ్రానైట్ రాతిపై అమరవీరుల పేర్లు, హోదా, రెజిమెంట్ వివరాలు యుద్ధ స్మారకంలో నాలుగు వృత్తాలుగా చెక్కారు. 4 వృత్తాలకు అమర్ చక్ర, వీరతా చక్ర, త్యాగ్ చక్ర, రక్షక్ చక్ర పేర్లు పెట్టారు. నాలుగు వృత్తాలకు అమర్ చక్ర, వీరతా చక్ర, త్యాగ్ చక్ర, రక్షక్ చక్ర పేర్లతో 'పరమ్‌వీర్ చక్ర' పొందిన 21 మంది విగ్రహాలు ఏర్పాటు చేశారు. పర్యాటక ప్రదేశంగా యుద్ధ స్మారకాన్ని మలిచారు. నేషనల్ వార్ మెమోరియల్ దగ్గర సూర్యాస్తమయానికి ముందు ప్రతి రోజు ఒక రిట్రీట్ వేడుక, అలాగే అమర వీరుల కుటుంబ సభ్యుల నెక్స్ట్ ఆఫ్ కిన్ జరుగుతాయి. వారంలో ప్రతి రోజూ దాదాపు ఆరు నుంచి 8 వేల మంది .. వీకెండ్‌లో 20వేల మంది ఈ మెమోరియల్ ను సందర్శిస్తారు. ప్రతీ సాయంత్రం ఇండియా గేట్ ప్రాంతం దేశభక్తి గీతాలతో మార్మోగుతుంది. 1971 భారత్ పాక్ యుద్ధంలో అమరులైన భారతీయ సైనికులకు గుర్తుగా ఇండియా గేటు దగ్గర స్మారకంగా ఈ జ్యోతిని ఏర్పాటుచేశారు. 1972 జనవరి 26న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అమర్ జవాన్ జ్యోతిని వెలిగించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో మరణించిన బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ సైనికుల జ్ఞాపకార్థం బ్రిటిష్ వారు ఇండియా గేట్ నిర్మించారు. మొదటి ప్రపంచ యుద్ధం, ఆంగ్లో అఫ్గాన్ యుద్ధంలో బ్రిటిష్ వారి తరపున పోరాడిన వారి పేర్లు ఇండియా గేట్‌పై చెక్కబడి ఉ న్నాయి. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని నగరంలో 176 కోట్ల వ్యయంతో నేషనల్ వార్ మెమోరియల్ స్మారకాన్ని నిర్మించారు. 2019లో ప్రధాని నరేంద్ర మోడీ ఈ స్మారకాన్ని ప్రారంభించారు. దీని తర్వాత ఇండియా గేటు దగ్గర జరిగే అన్ని సైనిక కార్యక్రమాలను నేషనల్ వార్ మెమోరియల్ దగ్గరకు మార్చారు. తాజాగా ఇండియా గేటు దగ్గర నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. విగ్రహం రెడీ అయ్యేంత వరకు సుభాష్ చంద్రబోస్ వర్చువల్ రూప ప్రదర్శన ఏర్పాటు చేయబోతున్నా రు. దీన్ని జనవరి 23న తానే ప్రారంభిస్తానని మోదీ ప్రకటించారు. ఏడు దశాబ్దాలుగా విస్మరణకు గురైన నేతాజీకి ఇది తగిన గౌరవమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గత ఏడున్నర దశాబ్దాలుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు దేశరాజధానిలో సరైన గౌరవం దక్కలేదనేది పలువురి అభిప్రాయం. గాంధీ, నెహ్రూలకే గత ప్రభుత్వాలు ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు, ప్రధాన మంత్రులు ప్రాధాన్యత నిచ్చారని.. సాయుధ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు అజాద్ హింద్ ఫౌజ్‌ని ఏర్పాటు చేసి.. గగన సీమలోనే అసువులు బాసిన నేతాజీని గత ప్రభుత్వాలు విస్మరించాయని బిజెపి వర్గాలంటున్నాయి. ఈక్రమంలో త్వరలో ఇండియా గేట్ దగ్గర ఏర్పాటు కానున్న నేతాజీ విగ్రహంతో ఆయన త్యాగానికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే.. తాజా పరిణామాలు ఎటువంటి మలుపు తిరుగుతాయో.. ఎలాంటి రాజకీయ ప్రకంపనలు రేపుతాయో వేచి చూడాలి.

## ఇండియా టాప్ డెస్టినేషన్ గా గోవా




పానాజీ, జనవరి 21, : కరోనా ఒమిక్రాన్ ఆందోళన కలిగిస్తున్నా, ట్రావెల్ చేయడానికి ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ఓయో విడుదల చేసిన యాన్యువల్ కన్జ్యూమర్ సర్వే ప్రకారం, గోవా వెళ్లేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించారు. ఈ సర్వేలో మొత్తం 3,000 మంది పాల్గొనగా, మూడో వంతు మంది గోవా తమ బకెట్ లిస్టు (ట్రావెల్ లిస్ట్) లో టాప్‌లో ఉందని చెప్పారు. కిందటేడాది డిసెంబర్‌లో ఓయో ఈ సర్వేను చేసింది. ట్రావెల్‌పిడియా పేరుతో ఈ సర్వేను రిలీజ్ చేసింది. ఈ సర్వే కోసం కేవలం ఇండియాలోనే కాకుండా ఓయోకి కీలకంగా ఉన్న ఇండోనేషియా, యూరప్ వంటి మార్కెట్లలోని రెస్పాండెంట్ల అభిప్రాయాలను కూడా కంపెనీ సేకరించింది. ఈ సర్వే ప్రకారం, 61 శాతం మంది ఇండియన్స్ లోకల్‌గా ట్రావెల్ చేయాలనుకుంటున్నారు. 25 శాతం మంది ఈ ఏడాది ఇంటర్నేషనల్‌తో పాటు, డొమెస్టిక్‌గా ట్రిప్‌లు వేయాలనుకుంటున్నారు. ట్రావెల్ చేయడానికి ఆసక్తి ఉన్నప్పటికీ, 80 శాతం మంది కరోనా కేసులు పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారని ఈ సర్వే వెల్లడించింది. కానీ, బూస్టర్ డోస్ అందుబాటులోకి రావడంతో కొంత రిలీఫ్‌గా అనిపిస్తోందని చెప్పారు. ఫేవరేట్ డెస్టినేషన్ల పరంగా చూస్తే,ఈ ఏడాది తమ బకెట్ లిస్ట్‌లో గోవా టాప్ డెస్టినేషన్‌గా ఉందని చెప్పారు. దీని తర్వాత మనాలి, దుబాయ్, షిమ్లా, కేరళలు ఇండియన్ల టాప్ డెస్టినేషన్లుగా ఉన్నాయని ఓయో పేర్కొంది. ఇంటర్నేషనల్ డెస్టినేషన్లలో దుబాయ్‌తో పాటు మాల్దీవ్‌లు, పారిస్, బాలి, స్విట్జర్లాండ్ వంటి డెస్టినేషన్లు ఈ ఏడాది ఇండియన్ల బకెట్ లిస్టులో ఉన్నాయని ఓయో ట్రావెల్‌పిడియా వెల్లడించింది. ట్రావెల్ ఎవరితో చేయాలనే అంశంపై 37 శాతం మంది స్పౌజ్ (భార్య లేదా భర్త) తో కలిసి వెళ్తామని చెప్పారు. మరో 19 శాతం మంది క్లోజ్ ఫ్రెండ్స్‌తో ట్రావెల్ చేస్తామని చెప్పగా, 16 శాతం మంది ఫ్యామిలీతో కలిసి వెళతామని చెప్పారు. మరో 12 శాతం మంది సోలో బ్యాక్‌ప్యాకింగ్‌కు ఎక్కువ ఆసక్తి చూపించారు. 16 శాతం మంది మాత్రం స్పౌజ్‌తో నైనా, ఫ్యామిలీతోనైనా, ఫ్రెండ్స్‌తోనైనా, సోలోగానైనా వెళ్లడానికి ఓకే అన్నారు. ఓయో ట్రావెల్‌పిడియా ప్రకారం, ఇండోనేషియాలో టాప్ డెస్టినేషన్‌గా బాలి నిలిచింది. యూరప్‌లో బాల్టిక్ సముద్రంలోని డానిష్ ఐలాండ్ బోర్న్‌హోమ్‌కు వెళ్లేందుకు అక్కడి ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపించారని ఓయో ప్రకటించింది. ఈ సర్వే ప్రకారం, నెదర్లాండ్‌లోని మెజార్టీ ప్రజలు ఈ ఏడాది ఆస్ట్రియాను చూడాలనుకుంటున్నారు.

## ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలో కరోనా చాప కింద నీరులా వ్యాపిస్తోంది. రోజురోజుకూ కేసుల సంఖ్య వేలల్లో పెరుగుతోంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 13,212 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 21,53,268కు కరోనా కేసులు చేరాయి. గడిచిన 24 గంటల్లో ఐదుగురు మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో రాష్ట్రంలో 14,532 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 64,136 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి 20,74,600 మంది రికవరీ అయ్యారు. రాష్ట్రంలో కొవిడ్ మహమ్మారి అంతకంతకూ విజృంభిస్తోంది. ఎక్కడికక్కడ వ్యాపిస్తూ వేల మందిని చుట్టేస్తోంది. ఫలితంగా రాష్ట్రంలో కేసుల సంఖ్య క్రమేపీ పెరిగిపోతోంది. దీంతో ఎక్కడ చూసినా మళ్లీ కొవిడ్ భయం అలుముకుంటోంది. మునుపటి సెకండ్ వేవ్ తరహాలో కేసులు పంజా విసురుతాయోమననే ఆందోళన అందరూ హడలిపోతున్నారు.

## ప్రభుత్వ జీవోలకు వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాం: వెంకట్రామిరెడ్డి

అమరావతి: ప్రభుత్వ జీవోలకు వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నామని సచివాలయ ఉద్యోగ సంఘాల నేత వెంకట్రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పీఆర్సీ జీవోలను వెనక్కి తీసుకోవాలనేది తమ మొదటి డిమాండ్ అని చెప్పారు. అశుతోష్ మిశ్రా కమిటీ రిపోర్ట్ ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఈ నెల పాత జీతాలనే చెల్లించాలని సీఎస్‌ను కోరామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ తెలిపారు. "పీఆర్సీ సాధన సమితి" పేరుతో కలిసి పోరాడుతామని ప్రకటించారు. 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, తమకు మద్దతు పలకాలని టీడీపీ అధినేత చంద్రబాబును కోరలేదన్నారు. తాము ఏ రాజకీయ పార్టీ మద్దతు కోరుకోవడం లేదని సూర్యనారాయణ పేర్కొన్నారు.

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 22, జనవరి 2022


## మభ్యపెట్టడమే మనకాలపు రాజకీయమా?

ప్రజాజీవితంలో ఉండే వాళ్ళు నైతిక విలువలతో పాటు రాజకీయ విలువలు కూడా తప్పక పాటించాలి. వ్యక్తిగతంగా ఎవరు ఎలా ఉన్నా ప్రజా వేదికలపైన, మీడియా ముందు మాట్లాడినప్పుడు హుందాగా వ్యవహరించాలి. కానీ దురదృష్టవశాత్తు సామాజిక నిర్దేశం చేయవలసిన రాజకీయ నాయకులే ఈ విలువలను పాటించడం లేదు. ఇది సమాజానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదు.రాజకీయపార్టీలు ప్రజాకర్షక నాయకత్వాన్ని ముందు నిలబెట్టి ప్రజల ఎజెండాను పక్కదారి పట్టించడం ఆనవాయితీగా మారింది. నాయకత్వం విఫలమైనప్పుడల్లా వివిధ పద్ధతుల్లో ప్రజల ఆలోచనలను అవాస్తవాల వైపు మళ్ళించే ప్రయత్నం చేస్తారు. ప్రజా బాహుళ్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించే ఎజెండా వారి దగ్గర ఉండదు. ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ ప్రణాళిక కూడా లేనప్పుడు ఆయా పార్టీలు అతివాద జాతీయవాదాన్ని, జాత్యహంకార వాదాన్ని ప్రదర్శిస్తాయి. కుట్రలను ప్రోత్సహిస్తాయి. తద్వారా వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తాయి. ఇవన్నీ కూడా నాయకత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల దృష్టిని మళ్ళించడానికి రాజకీయ పార్టీలు ఆడుతున్న నాటకం. ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం, అగ్రెసివ్‌గా ఉండడమే నాయకత్వ లక్షణాలు అనిపించేట్టు ఉంది నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన. అధికార, ప్రతిపక్షాలూ ఇదేవిధంగా వ్యవహరిస్తున్నాయి. కొంత కాలంగా ప్రజల సమస్యల్ని ఎజెండా నుంచి తప్పించి వ్యక్తిగత దూషణలే ప్రధానం చేసారు. అనామకులు వీధుల్లో గొడవపడ్డట్టు ప్రెస్‌మీట్స్ పెట్టి దూషించడం నిత్య ప్రహసనంగా మారింది. రాజకీయ విలువలకు సమాధి కట్టే పనిలో అన్ని పార్టీలు ఒకే తీరుగా వ్యవహరిస్తు న్నాయి. ఈ విలోమ విలువలే అసలు సిసలు నాయకత్వ లక్షణాలనీ, రాజకీయ విలువలని యువతను తప్పుదోవ పట్టించే పనిలో ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్రంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఇచ్చే హామీలు విచిత్రంగా ఉంటున్నాయి. అసాధ్యమైన హామీలను గుప్పించడం, చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడటం ఆనవాయితీగా మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్నది వాళ్ళ ప్రభుత్వం. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను రాష్ట్రంలో అమలు చేయం అంటూ హాస్యాస్పదమైన ప్రకటనలు ఇస్తున్నాయి. హైదరాబాద్ మేయరు అధికారిక వాహనం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సందర్భంలో ట్రాఫిక్ సిబ్బంది చలాన్ విధించిన సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే యువతను తప్పుదోవ పట్టించే ప్రకటనలు తెలంగాణ రాజకీయ నాయకుల నుంచి వెలువడడం తెలంగాణలోని నాయకత్వ బలహీనతనకు నిదర్శనం. మేయరుకు ప్రత్యేక అధికారాలు ఎన్ని ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టబద్ధంగా చర్యలు ఉంటాయి. ఆ మధ్య హైదరాబాద్ మేయరు వాహనం నో పార్కింగ్ జోన్‌లో ఉన్నదని పోలీసులు ఆ వాహనానికి ఫైన్ వేసిన విషయం తెలిసిందే. కాబట్టి ప్రజాప్రతినిధులు మాట్లాడే ప్రతి మాట, ఇచ్చే ప్రతి హామీ సాధ్యాసాధ్యాలను తెలుసుకుని మాట్లాడితే మంచిది. మభ్యపెట్టే ప్రకటనలతోనే నమ్మి యువత ఓటేస్తారు అనుకుంటే అదే వారి భ్రమ మాత్రమే, ప్రజలు ఎప్పుడూ అమాయకులు కాదు.స్థానిక సంస్థలు, చట్టసభలు ఇలా ఎన్నికలు ఏ స్థాయిలో జరిగినా ప్రజలు తమ ప్రాంతంలో నాయకుల మార్పిడి, అధికార మార్పిడి కోరుకున్నప్పుడు కొత్తవారికి ఓటేసి తమ అభీష్టాన్ని తెలియజేస్తారు. దుబ్బాక, హుజూరాబాద్‌లో అధికార పక్షం హామీలు కూడా ప్రజలు పట్టించుకోలేదు. ప్రలోభాలకు లొంగలేదు. దళితుల సంక్షేమం కోసం ప్రారంభించిన దళితబంధు పథకం హుజురాబాద్‌లో ఎన్నికల లబ్ధి కోసమే అని ప్రకటించడం కూడా వివాదాస్పదం అయ్యింది. దుబ్బాకలో మల్లన్నసాగర్ బాధితులు, ప్రభుత్వంపై సహజంగా వ్యతిరేకంగా ఉన్న ఇతర వర్గాల కలయిక ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసింది. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నచోట నేతలు పోల్ మేనేజ్‌మెంట్ చేయగలమనుకుంటే అది కుదరదని ఋజువైంది. హుజురాబాద్‌లో రాజేందర్‌ను గెలిపించాలని ప్రజలు ముందే ఒక నిర్ణయానికి వచ్చినందున ఆయనపై పోటీదారులు గెలవలేకపోయారు. ఈ రెండు సందర్భాల్లో గెలిచిన పార్టీ మభ్యపెట్టే మాటలు, అబద్ధాలు, వైషమ్యపూరిత ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేశాయని భావిస్తే కూడా తప్పే. ఎవరు ఎన్ని గొప్పలు చెప్పకున్నప్పటికీ వాస్తవంలో జరిగింది వేరు. ముందుగానే అధికారపక్షానికి వ్యతిరేకంగా ఓటింగు చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అధికారపక్షం హామీల విషయంలో మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సహజం. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ప్రతిపక్షాలు కూడా వాస్తవాలు చెప్పకుండా మభ్యపెట్టే పనిలోనే ఉన్నాయి. ప్రభుత్వం తీసుకునే కొన్ని పరిపాలనా, విధానపరమైన నిర్ణయాలపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎలాన్ మస్క్‌ను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌పై పోల్ నిర్వహించి దానిపై రాజకీయాలు మాట్లాడటం దురదృష్టకరం. ఒక్క కేటీఆరే కాదు, ఇతర రాష్ట్రాల నేతలు కూడా ఎలాన్ మస్క్‌ను వారి రాష్ట్రాలకు ఆహ్వానించారు. కానీ ఆయా రాష్ట్రాల్లో ఎక్కడా కూడా ఇలాంటి వ్యక్తిగత కక్షపూరిత చర్చలు గాని, పోల్స్ గాని నిర్వహించలేదు. అక్కడి అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాయి. నాయకుల మధ్య అధికారం కోసం జరిగే పోరాటంలో రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టడం సమంజసం కాదు. ఇలాంటి వారు వాళ్ల పార్టీ విధానాలను ప్రజలకు చెప్పకుండా వ్యక్తుల వ్యక్తిగత విషయాలపై దాడి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కొంతకాలంగా చేస్తున్నారు. సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడితే ప్రజలు హర్షించరు. ప్రజల సమస్యలు ప్రధాన ఎజెండాగా చేసుకుని సాగే రాజకీయాలు మాత్రమే అశేష ప్రజానికానికి మేలు చేస్తాయి. ప్రజలు వాళ్ళకే పట్టం కడతారు.

## ‘సైబర్’ కనుమలో అసత్యసేన







స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకుంటున్నాం. వినూత్న సాంకేతికతలు మన సమష్టి శ్రేయస్సుకు నిర్దేశించుకున్న విలువలు, సంప్రదాయాలకు ప్రమాదకారులుగా పరిణమిస్తున్నాయి. అవును, మన సమున్నత భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం (రిపబ్లిక్ ఆఫ్ ఇండియా) అంతర్జాల పోకిరీ సేన (ఆర్మీ ఆఫ్ ట్రోల్స్) ఆక్రమణకు గురవుతోంది. విద్వేష జాలం, అసత్య ప్రచారం వెల్లువెత్తుతున్నాయి. ఆ పోకిరీల ప్రభావం ఇప్పటికే మన ప్రజా చర్చలను, పౌర సమాజ వాదోపవాదాలను, సామాజిక సంభాషణలను హీనస్థాయికి దిగజార్చింది. భారతీయ జాతీయతకు అపాయం కలిగిస్తోంది. ఒక వంచనా సామ్రాజ్యాన్ని నెలకొలిపే దిశలో చురుగ్గా పురోగమిస్తోంది. ఈ పోకిరీల దండయాత్ర భారత గణతంత్ర రాజ్యానికే కాదు, మన పురానవ నాగరికతకూ ఒక పెనుముప్పు. స్టాండప్ ప్లీజ్! అంతర్జాల పోకిరీ సైన్యాన్ని సవాల్ చేయవలసిన సమయమిది. ఇదొక విషమ ఘడియ. సంయమనం ఇక చాలు. ప్రతిఘటనను ప్రారంభించి తీరాలి. ఒక సత్య (యోధుల) సైన్యాన్ని సమీకరించాలి. ఆకాంక్ష మాత్రమేనా? కానే కాదు. ఇదిగో ఒక నిర్దిష్ట ప్రతిపాదన. భారత గణతంత్ర రాజ్య సంరక్షకులు అందరూ తమ తమ రాజకీయ విభేదాలు, శత్రుత్వాలను కొనసాగిస్తూనే ఒక లక్ష్యం కోసం ఏకమవ్వాలి. దేశ పాలనా వ్యవహారాలను నిర్వహిస్తున్న రాజకీయ సంస్థ, దాని ఆస్థానికులు, సమస్త సమర్థకులు అలుపు సొలుపు, నదురు బెదురు లేకుండా సత్యాలుగా వ్యాప్తి చేస్తున్న అబద్ధాల బండారాన్ని బద్దలుగొట్టి, నిజాలను వెల్లడించడమే ఆ లక్ష్యం. ఈ లక్ష్యాన్ని ఔదలదాల్చిన వారందరూ సంఘటితమవ్వాలి. ఇందుకొక మేధో మండలిని ఏర్పాటు చేసుకోవాలి. సమాజ సంబంధిత ప్రతి విషయాన్ని సులభంగా, సుబోధకంగా తెలియజేసేందుకు ఒక పటిష్ఠ, ప్రభావశీల ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ అంగీకృత యోజనను శక్తిమంతమైన సందేశాలుగా మార్చి, వాటిని ప్రజలకు పంపేందుకు దేశవ్యాప్తంగా ఉత్తమ సృజనశీల ఆలోచనాపరులు అందరినీ ఒక సమైక్య వేదిక మీదకు తీసుకురావాలి. ఆ సందేశాలను పలు మార్గాలలో విభిన్న వేదికల ద్వారా ప్రజలకు చేరవేసేందుకు ఒక సమర్థ, సృజనశీల యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. లక్షలాది స్వచ్ఛంద సేవకులతో ఒక సమాహార వ్యవస్థను నెలకొల్పాలి. సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తితో సంధాయకతను సృష్టించుకోవాలి. తల్లి భాషల్లో, ప్రజల పలుకుబడుల ద్వారా సత్యం ప్రతి ఒక్కరి మనస్సుల్లో సుప్రతిష్ఠితమవ్వాలి.వాస్తవాలను నిశితంగా పరీక్షించవలసిందే. అయితే సత్యం అనేది వాస్తవాల తనిఖీకే పరిమితం కాకూడదు. వాటి ఆవలి వైపునకు వెళ్లి తీరాలి. అప్పుడే సత్యాసత్య వివేచన వికసిస్తుంది. అంతర్జాల పోకిరీ సేన వాస్తవాలను ఖాతరుచేయదు. భయపడదు అని చెప్పడమే సరైన విషయం. కనుక అనుభవజన్య సత్యాలను ఆలంబన చేసుకోవాలి. ప్రజల అనుభవంలోకి వచ్చిన సత్యాలను విశదంగా వెల్లడించేందుకు అవసరమైన మార్గాలను కనుగొనవలసి ఉంది.సాధారణ వ్యవహారాలు, సుదూర సంఘటనల గురించి అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే ప్రజల ప్రత్యక్ష అనుభవంలోని వాటిపై అసత్యాలను వ్యాప్తి చేయడం సాధ్యమవుతుందా? సమాధానం స్పష్టమే. ఉదాహరణకు లద్దాఖ్‌లో మన భూభాగాలు కొన్నిటిని చైనాకు కోల్పోయాం. అయితే లద్దాఖ్‌లో అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఘంటాపథంగా చెప్పింది. ఈ విషయంలో మోదీ సర్కార్ మసకబరిచిన సత్యాలను విస్పష్టంగా వెల్లడించడం అంత తేలికకాదు. అయితే కొత్త ఉద్యోగాల సృష్టి, కొవిడ్ సంక్షోభంలో మృతుల వాస్తవ సంఖ్య విషయమై పాలకుల మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. జనుల వ్యక్తిగత అనుభవాలు ప్రభుత్వ గణాంకాలకు విరుద్ధంగా ఉంటాయి కదా.వాస్తవాలను నిరూపించడమే సరిపోదు. వాటి మధ్య ఉన్న పరస్పర సంబంధాన్ని గుర్తించాలి. అప్పుడు అవి మనకు ఒక కొత్త దృక్పథాన్ని సమకూరుస్తాయి. ఫెరోజ్‌పూర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రాణాలకు పెద్ద ప్రమాదమేర్పడిందనే అతిశయోక్తులు ప్రచారమయ్యాయి. ఫెరోజ్‌పూర్ సంఘటనపై, ఆ ఘటన సంభవించిన మరుసటి రోజు వైరల్ అయిన వీడియోలు ఆ అతిశయోక్తుల గుట్టును బయటపెట్టాయి. ఇంతటితో సరిపుచ్చుకూడదు. 2002 ఎన్నికలకు ముందు అక్షరధామ్‌పై జరిగిన దాడి నుంచి ఫెరోజ్‌పూర్ ఉదంతం దాకా ఎన్నికల సందర్భంగా సంభవించిన సంఘటనలు అన్నిటినీ నిశితంగా పరిశీలించండి. అవి సంభవించిన తీరులో ఒక రీతి మీకు స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం అనుభవపూర్వక సత్యాలనే కాదు, భావోద్వేగ సత్యాలను కూడా సంధానం చేయడాన్ని నేర్చుకోవాలి. సాయుధ సైన్యానికి వలే సత్య సైన్యానికి కూడా ఒక వ్యూహాత్మక సిద్ధాంతం అవసరం. సత్య సైన్యం సూత్రప్రాయంగా సత్యానికే నిబద్ధమవుతుంది. శక్తిమంతమైన వ్యూహంగా సత్యంపైనే సదా ఆధారపడి ఉంటుంది. అత్యంత ఇబ్బందికరమైన పరిస్థితుల్లో కూడా ఎంత అననుకూలమైనది అయినప్పటికీ సత్యాన్నే మాట్లాడగల నైతిక ధైర్యం సత్య సైనికుడికి ఉండి తీరాలి. మీరు సత్యమని చెప్పినది స్వతంత్ర, నిష్పాక్షిక పరిశీలనలో కూడా సత్యంగా రుజువు కావాలి. అప్పుడు మాత్రమే అది ప్రజా సత్యమవుతుంది. అంతర్జాల పోకిరీసేన ప్రతిరోజూ హిందూ%--%ముస్లిం వ్యవహారాలపై వాదోపవాదాలకు మనలను ఆహ్వానిస్తుంది. మన ప్రతిస్పందన ఏమైనప్పటికీ సమాజంలో ఆ మత వర్గాల వారి మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగేలా చేయడమే ఆ పోకిరీల లక్ష్యం. మరి వారికి మనం విసిరే వ్యూహాత్మక సవాల్ ఎలా ఉండాలి? మన సవాల్‌కు ఆ పోకిరీలు ఆత్మ రక్షణలో పడి తీరాలి. పోరాట క్షేత్రాలను వేరే అంశాలకు మళ్ళించడమే అందుకు మార్గం. ఇదే వారికి మనం విసరగల సరైన సవాల్. సత్య సైన్యం భారతీయ భాషలను ఆలంబన చేసుకోవాలి. ప్రజల నుడికారంలో మాట్లాడాలి. ప్రభావశీల ఆయుధాలుగా హాస్యం, అధిక్షేపం, వ్యంగ్యాన్ని ప్రయోగించాలి. అప్పుడు అబద్ధాల బండారాన్ని బయటపెట్టడం సాధ్యమవుతుంది. ప్రజలకు సత్యం తెలుస్తుంది.మనం ఇప్పుడు సత్యానంతర ప్రపంచంలో నివశిస్తున్నాం. ఈ కొత్త జగత్తులో సత్యశీల రాజకీయాలకు తావు ఉందా? ఉందని నేను విశ్వసిస్తున్నాను. అంతర్జాల పోకిరీల ప్రచారాన్ని చూస్తే సత్యం విలువ ఏమిటో మనకు తెలుస్తుంది. లఖింపూర్ ఖేరీ ఘటనపై మీడియా సంపూర్ణ మద్దతుతో జరిగిన ప్రచారాన్ని గుర్తు చేసుకోండి. అయితే నిరసన తెలుపుతున్న రైతుల పైకి కేంద్రమంత్రి సుపుత్రుడు ఎంత నిర్లక్ష్యంగా, ఎంత నిర్దాక్షిణ్యంగా కారును నడిపిందీ స్మార్ట్ ఫోన్‌లో నిక్షిప్తమైన దృశ్యాల వీడియో మరుసటిరోజు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయిన తరువాత జరిగిందేమిటో మీకు తెలుసు. ఎంత దుర్మార్గం జరిగిందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకున్నారు. అలాగే ఇబ్బందికరమైన వాస్తవాలను ఏ ప్రభుత్వమూ ఎంతోకాలం కప్పిపుచ్చలేదు. ఎందుకంటే సత్యమే ముఖ్యం. సత్యమే అత్యంత ప్రభావశీల శక్తి. కొత్త సాగు చట్టాలపై రైతుల ఉద్యమాన్నే చూడండి. మట్టి మనుషుల భావోద్వేగ సంకల్పం ఎండా వానల్లో సైతం వీధుల్లోనే ఉండి తీరేలా చేసింది. చివరకు మోదీ ప్రభుత్వం తన నిర్ణయాలు ఉపసంహరించుకునేలా చేసింది.

సత్య (యోధుల) సైన్యాన్ని ఎక్కడ సమీకరించాలి? మనలో సత్యాన్వేషకులు ఉన్నారా? ఉన్నారు. మెగసెసే అవార్డు గ్రహీత అయిన ప్రముఖ పాత్రికేయుడు రావిష్ కుమార్‌ను సామాజిక మాధ్యమాలలో అనుసరిస్తున్న వారి సంఖ్యను పరిశీలించండి. పెద్ద మీడియా సంస్థలన్నీ అత్యంత గర్హనీయంగా అధికారంలో ఉన్న వారికి లొంగిపోయాయి. దీంతో ప్రతి రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ చిన్న యూట్యూబ్ ఛానెల్స్ ప్రభవించి వర్ధిల్లుతున్నాయి. వీటిని అనుసరించే వారు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారంతా సత్యాన్ని కోరుకుంటున్నారు. సత్యావిష్కరణ జరిగితీరాలని వారు ప్రగాఢంగా అభిలషిస్తున్నారు. రైతుల ఉద్యమమే ఇందుకొక రుజువు. సత్య సమరంలో సైనికులు అయ్యేందుకు అనేక మంది స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఒక పెద్ద సత్య సైన్యం సత్య సంరక్షణకు సంసిద్ధంగా ఉంది.

సరే, ఈ స్వచ్ఛంద సత్యశీలురను ఒక సైన్యంగా ఎందుకు పిలవాలి? ప్రజాపోరాటాలు శాంతియుతంగా జరగాలని కోరుకుంటున్నవారు నా ప్రతిపాదనలోని సైనిక ధర్మధోరణికి కలవరపడుతున్నారు. అయితే మహాత్మాగాంధీ జీవిత అంతిమ దశను ఒకసారి గుర్తుచేసుకోండి. దేశ విభజనతో ప్రజ్వరిల్లిన మత విద్వేష హింసాకాండను నివారించేందుకు ఆయన ఏర్పాటు చేసింది శాంతి సేన కాదూ? వాస్తవమేమిటంటే మనం ఇప్పుడు ఒక యుద్ధంలో ఉన్నాం. మన జాతిని, మన నాగరికతను, మన గణతంత్ర రాజ్యాన్ని రక్షించుకునేందుకు జరుగుతున్న యుద్ధమది. ఈ పవిత్ర యుద్ధాన్ని విజయవంతం చేసేందుకు మీకు ఒక సైన్యం తప్పక అవసరమవుతుంది. అదే సత్య సైన్యం.

తాజా కలం: బహు భాషా కోవిదుడు జీఎన్ దేవీ ఒక భిన్న సూచన చేశారు. నేను ప్రతిపాదించిన ‘ట్రూత్ ఆర్మీ’ (సత్య సైన్యం)ని ‘ట్రోత్ ఆర్మీ’గా పిలవాలని ఆయన అన్నారు. ట్రోత్ అనేది వాడుకలో లేని పదం. దాని అర్థం కోసం నిఘంటువు చూశాను. ప్రమాణం, ప్రతిజ్ఞ, వాగ్దానం అనే అర్థాలు కనిపించాయి. భారత స్వాతంత్ర్యం 75వ వసంతంలో ‘భవిష్యత్తుతో మన సమష్టి సమాగమానికి’ ఒక ట్రోత్ సైన్యం అవసరం చాలా ఉంది.

## విరాట్ పర్వం

కెప్టెన్సీ నుంచి వైదొలగుతున్నట్లు విరాట్ కోహ్లీ ప్రకటించడంతో భారత టెస్టు క్రికెట్‌లో ఒక పర్వం ముగిసినట్లైంది. దక్షిణాఫ్రికా చేతిలో 2–1 తేడాతో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన తరువాతి రోజే విరాట్ కోహ్లీ ఈ బాంబు పేల్చాడు. వచ్చే నెలలో శ్రీలంకతో బెంగళూరులో మొదటి టెస్టు కోహ్లీకి వందో టెస్టు. ఈ మ్యాచ్‌లో ఆడిన తరువాత కావాలనుకుంటే అభిమానుల సమక్షంలో కెప్టెన్సీ నుంచి వీడ్కోలు తీసుకోవచ్చని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) చేసిన ప్రతిపాదనను అతడు తిరస్కరించినట్లు వార్తలొచ్చాయి. ఒక మ్యాచ్‌తో మారిపోయేదేమీ ఉండదని, ఏ పని చేసినా 120 శాతం ఫలితం సాధించాలి. లేనప్పుడు తప్పుకోవాలన్నదే తన ఫిలాసఫీ అని కోహ్లీ విస్పష్టంగా చెప్పాడు. చాలా మంది కెప్టెన్లు తాను నిష్క్రమించడానికి ముందు మెరుపులు మెరిపించి అభిమానులతో భేష్ అనిపించుకోవాలని ఆరాటపడతారు. కోహ్లీ అందుకు భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. కెప్టెన్‌గా ఉంటూ వరుసగా మూడు సెంచరీలు సాధించిన ఆటగాడిగా అరుదైన రికార్డును సొంతం చేసుకున్న విరాట్ కోహ్లీ నిష్క్రమణలోను తన విలక్షణతను చాటుకున్నాడు. భారత క్రికెట్ జట్టును సమర్థవంతంగా నడిపించడంలో విజయవంతమైన సారథిగా అతనికి మంచి పేరే ఉంది. అతడు కెప్టెన్సీగా బాధ్యతలు చేపట్టడానికి ముందు అంతర్జాతీయ క్రికెట్ రేటింగ్స్‌లో ఏడవ స్థానంలో ఉన్న భారత జట్టును మెరుగైన స్థితిలో నిలబెట్టడంలో తనదైన ముద్ర వేశాడు. కోహ్లీ సారథ్యంలో భారత్ 68 టెస్టులు ఆడగా 40 మ్యాచ్‌లలో విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలోనే ఓడిపోయింది. స్వదేశంలో జరిగిన 11 టెస్టు సిరీస్‌లను కైవసం చేసుకున్న కోహ్లీ సేన, విదేశాల్లో 37 టెస్టులు ఆడి 16 విజయాలను నమోదు చేసుకుంది. 43.6 శాతం సగటు విజయాల రేటుతో కెప్టెన్‌గా బాగానే రాణించాడు. అంతకు ముందు కెప్టెన్ ఎం.ఎస్ దోని ఇతర ఫార్మేట్లలో రాణించినా, టెస్టుల్లో అంతగా క్లిక్ కాలేకపోయాడు. మరో మాజీ కెప్టెన్, ప్రస్తుత బిసిసిఐ చైర్మన్‌గా ఉన్న సౌరబ్ గంగూలీ 28 టెస్టులు ఆడి 39.3 సక్సెస్ రేటుతో కోహ్లీ తరువాతి స్థానంలో నిలిచాడు. ఏ విధంగా చూసినా కోహ్లీ సారథ్యంలో భారత టెస్టు క్రికెట్ పరిస్థితి మెరుగుపడిందనేది వాస్తవం. అయితే, టి–20, వన్డే ఫార్మేట్లలో ప్రపంచ కప్‌లో కానీ, ఐసిసి అంతర్జాతీయ టోర్నీల్లో కానీ భారత్‌ను విజేతగా నిలపడంలో అతడు విఫలమయ్యాడు. టెస్టు జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని ఇంత హఠాత్తుగా నిర్ణయం తీసుకోవడానికి దారితీసిన పరిస్థితులేమిటన్నది ఇదమిత్థంగా తెలియరాలేదు. కెప్టెన్‌గా పెరుగుతున్న ఒత్తిడి వల్ల బ్యాటింగ్‌పై దృష్టి పెట్టలేకపోతున్నానని, అందుకే తప్పుకుంటున్నానని అతడు ఇచ్చిన వివరణ విశ్వసించేదిగా లేదు. టి–20 జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి కోహ్లీని తప్పించినప్పుడు అతనికి, బిసిసిఐకి మధ్య సంబంధాలు సవ్యంగా లేవన్న సంకేతాలు వచ్చాయి. కోహ్లీకి నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని బిసిసిఐ చీఫ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలతో కోహ్లీ బాహాటంగానే విభేదించాడు. ఆ తరువాత కూడా ఈ విభేదాలను పరిష్కరించేందుకు బిసిసిఐ నుంచి ఎలాంటి ప్రయత్నం జరిగిన దాఖలాలు లేవు. ఆటగాళ్ల ఎంపికలో కెప్టెన్ అభిప్రాయాలకు బిసిసిఐ విలువ ఇవ్వలేదన్న విమర్శలూ వినిపించాయి. బిసిసిఐ ప్రధాన కార్యదర్శిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పుత్రరత్నం జైషా వచ్చాక పరిస్థితి మరింత దిగజారింది. గత ఏడాది టి–20 ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ చేతిలో భారత్ ఓటమిపాలైనప్పుడు పేసర్ మహ్మద్ షమీ పాకిస్తాన్‌కు అమ్ముడుపోయాడంటూ విద్వేషకులు కొందరు ఆయనపై విషం కక్కినప్పుడు కోహ్లీ ఏమాత్రం తటపటాయించకుండా తన జట్టు సహచరుడికి బాసటగా నిలిచాడు.

## మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం



మధిర, జనవరి 21, ప్రజా పాలన ప్రతినిధి :మధిర పట్టణంలోని షూ ల్యాండ్ వస్త్ర దుకాణం యజమాని షేక్ ఇంతియాజ్ అలీ జ్ఞాపకార్థం వారి కుమారులు పాషా,జానీ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల ఆశ్రమ నందు గల వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ. మా తండ్రి ఇంతియాజ్ అలీ జ్ఞాపకార్థం మానసిక వికలాంగులకు అన్నదానం ఈ కార్యక్రమానికి సహకరించిన సేవాసదనం యాజమాన్యానికి స్విమ్మర్స్ అసోసియేషన్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ మిత్రులు భూక్య హనుమా, చల్లా సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, శీలం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటించండి: సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ



బోనకల్ ,జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో శుక్రవారం జ్వర సర్వే కార్యక్రమం మూడు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవాళ్లను గుర్తించి కరోనా కిట్టు ఇవ్వటం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు కరోనా బారిన పడకుండా ఉండాలని, ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని, గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ మరియు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ మల్టీ పర్పస్ వర్కర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఇంటింటి జ్వరం సర్వే ప్రారంభం



ఎర్రుపాలెం జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి జ్వరం సర్వే లో భాగంగా జిల్లా వైద్యాధికారి మాలతి మొదలు పెట్టడం జరిగింది. అనంతరం మాలతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవారు కరోనా పరీక్ష చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్కు పెట్టుకొని ఉండాలని వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని ఆమె తెలిపారు. ఈ సర్వే లో ప్రతి వార్డుకి ఒక టీమ్ నీ వేయడం జరిగింది. ఆశా వర్కర్ లు, ఏఎన్ఎం లు, ప్రతి ఇంటికి వెళ్లి దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు అడిగి తెలుసుకుని జ్వరం ఉన్నవారికి పల్స్ చెక్ చేసి కిట్లను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాధాకృష్ణ, వీఆర్వో బాలయ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో సింగరేణి డైరెక్టర్లు**



నస్పూర్, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి): వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్లు అన్ని ఏరియాల జీఎం లకు సూచించారు. శుక్రవారం డైరెక్టర్లు ఆపరేషన్స్ ఎస్. చంద్రశేఖర్ , ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, ఫైనాన్స్,(పా) ఎన్.బలరాం, ఈఅండ్ యం సత్యనారాయణ రావులు అన్ని ఏరియా జనరల్ మేనేజర్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. బొగ్గు నాణ్యతకు సంబంధించిన విషయాలపై చర్చించారు. శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యత మరింత పెంచడానికి కావలసిన అన్ని మార్గాలను సుగమం చేస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ, నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డైరెక్టర్లు సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు క్వాలిటీ అభినందనీయంగా ఉన్నప్పటికీ మరింత క్వాలిటీ బొగ్గును ఉత్పత్తి, రవాణా చేసి సంస్థ అభివృద్ధి, ఆర్థికావృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం యం. సురేష్, ఎస్ఓటూ జీఎం గుప్తా , ఏజెంట్లు విజయ భాస్కర్ రెడ్డి, ఏవి రెడ్డి , ఎంవి. నరసింహారావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఐఈడి డీజీఎం చిరంజీవులు, ఇన్చార్జి క్వాలిటీ డీజీఎం అమరేందర్ రెడ్డి, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ డీజీఎం వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# అధోగతి పాలైన వికారాబాద్ అభివృద్ధి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 21 జనవరి ప్రజా పాలన : టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వికారాబాద్ అభివృద్ధి ఆమడ దూరంలో నిలిచిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంతవరకు అభివృద్ధి కొరకు ఒక్క రూపాయి కూడా తేలేదని దెప్పి పొడిచారు. నిధులు లేక పోతే అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో శాటిలైట్ పనులు మంజీరా నీటి సరఫరా పైప్లైన్ పనులు వేగంగా జరిగాయని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఏ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగితే ఆ నియోజకవర్గానికి నిధుల వరదపారిస్తారని అర్థం చేశారు. అందుకే వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ మార్ సాటిలైట్ సిటీ కోసం కోట్ల రూపాయలు వెచ్చించి అండర్ డ్రైనేజీ వాటర్ పైప్ లైన్ పనులు చేశారని వివరించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సభ్యత్వాన్ని తీసుకుంటే రెండు లక్షల బీమా వర్తిస్తుంది గుర్తు చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జ్ చామల రఘుపతి రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ సభ్యత్వం ఇంచార్జి సుభాష్ నాయక్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, జైదుపల్లి మురళి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ జిల్లా అధ్యక్షుడు రత్నా రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ కాంగ్రెస్ నాయకులు రెడ్యా నాయక్ నర్సింలు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామి అమలు చేయాలి

**అంతర్గాం వంతెనను నిర్మించాలి -మంచిర్యాల అంతర్గం సాధన సమితి డిమాండ్**



మంచిర్యాల బ్యూరో, జనవరి21, ప్రజాపాలన :ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మంచిర్యాల అంతర్గాం వంతెన నిర్మాణం హామీని వెంటనే అమలు చేయాలని మంచిర్యాల అంతర్గం సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం వద్ద మంచిర్యాల అంతర్గాం వంతెన సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన చెపట్టారు. ఈ సందర్భంగా వంతెన సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఫిబ్రవరి 27 న శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం వేదికగా మంచిర్యాల అంతర్గాం వంతెనను నిర్మిస్తామని, దానికి 125కోట్లు అవసరమని, వాటిని వెంటనే విడుదల చేస్తామని హమి ఇచ్చారని గుర్తు చేశారు.వంతెన నిర్మాణం వలన ప్రజలకు ప్రయాణ దూరం తగ్గుతుందని ముఖ్య మంత్రి హామీతో సంబరపడి పోయారని , ఇంతవరకు హామీ కార్యరూపం దాల్చ లేదని పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి హామీ ప్రకటించి అమలుచేయక పోవడం దురదృష్టం అని అన్నారు. బ్రిడ్జి పేరు చెప్పుకుని ఓట్లు దండుకుని గద్దెనెక్కిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఇప్పటి కైనా చిత్తశుద్దితో స్పందించి రెండు జిల్లాలకు వారధిగా వుండే మంచిర్యాల అంతర్గాం బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు స్పందించని పక్షంలో వంతెన సాధన సమితి ఆధ్వర్యంలో పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు , మంచిర్యాల, కోమురంభీం, పెద్దపెల్లి జిల్లాలలో వున్నటువంటి ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడించి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.బ్రిడ్జి పనుల విషయంలో ముఖ్యమంత్రి తో మాట్లాడి నిర్మాణపనులను చేపడుతారా..? లేదా పదవులకు రాజీనామా చేస్తారా..? తేల్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంతెన నిర్మాణ సాదన సమితి సభ్యులు తుల మధుసూదన్ రావు, నల్లా నాగేంద్ర ప్రసాద్, ఇరుకుల్ల సూర్యనారాయణ, అవునురి రాజ్ కుమార్,చంద్రగిరి నరేష్, ఆడెపు కుమారస్వామి,పంచాగ్నుల ప్రదీప్, దాస్య నాయక్, మున్నా రాజ్ సిసోడియా,దుర్గం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరికి ఉపకారి బొడ్రాయి

**రాళ్ల చిట్టెంపల్లి సర్పంచ్ ముష్లయా యాస్మిన్ గౌస్**



వికారాబాద్ బ్యూరో 21 జనవరి ప్రజా పాలన : మానవ శరీర మధ్యభాగంలో బొడ్డు లాగా గ్రామానికి బొడ్రాయి కూడా మధ్య భాగము అవుతుందని రాళ్ల చిట్టెంపల్లి సర్పంచ్ ముష్లయా యాస్మిన్ గౌస్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని రాళ్ళ చిట్టెంపల్లి గ్రామంలో బొడ్రాయి స్థాపన కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి మధ్య భాగంలో లో బొడ్రాయి ఉండేటట్లు శాస్త్రోక్తంగా స్థాపిస్తారని పేర్కొన్నారు. వాస్తు పురుషుని శరీరానికి మణిపూరక చక్ర స్థానమే ఈ బొడ్రాయి స్థానమని కొనియాడారు. స్వాధిష్ఠాన చక్రానికి పైన మూడు అంగుళాలలో ఒక అగ్ని నిలయమై మణిలాగా ప్రకాశిస్తుందని స్పష్టం చేశారు. విశ్వంలోని విశ్వశక్తి గ్రామంలోకి ప్రవేశించేందుకు మణిపూరక చక్రం ముఖద్వారంగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షంషుద్దీన్ ఎంపీటీసీ జగదాంబ జి వెంకట్ రెడ్డి దివాకర్ రెడ్డి ఎల్ శ్రీనివాస్ రెడ్డి నాగేష్ బి కృష్ణయ్య వై నారాయణ వీరేశం వేదపండితులు కృష్ణ పంతులు టీ చంద్రయ్య హెచ్ మల్లేశం జై యాదయ్య కే జంగయ్య కేరళ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల గ్రామంలో ఇంటింటి జ్వర సర్వే కార్యక్రమం



బోనకల్, జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని శుక్రవారం రావినూతల గ్రామంలో ఇంటింటి జ్వరం సర్వే కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి కొమ్మినేని ఉపేందర్ మాట్లాడుతూ మండలంలో కరోనా విజృంభిస్తున్న తరుణంలో గ్రామంలోని ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలని, గుంపులు గుంపులుగా నిలబడ రాదని , ఇళ్లలో ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరం ఉన్నచో వెంటనే బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కరోనా టెస్ట్ చేయించుకోవాలని, ఎవరి ఇళ్లలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవి, గ్రామ ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ కార్యకర్త పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు



జన్నారం రూరల్ , జనవరి 21, ప్రజాపాలన:-జన్నారం మండలం మేజర్ గ్రామ పంచాయతీ పోన్కల్ ల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం ప్రచారం చేశారు, ఈ సందర్భంగా గాంధీనగర్ లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కై ప్రతి ఇంటి నుంచి ప్రజల అధారణ లభించిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రబుదాసు తెలిపారు, ఈ కార్యక్రమంలో , ప్రధాన కార్యదర్శి పసిల్లా,టౌన్ ప్రెసిడెంట్ దుమల్లా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రాజన్న, ఎసి సెల్ ప్రెసిడెంట్ మామిడిపెల్లి ఇందయ్య యూత్ కాంగ్రెస్ మండల లీడర్ దుమల్లా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేకవనంపల్లిలో ఇంటింటి ఫీవర్ సర్వే

**సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 21 జనవరి ప్రజా పాలన : ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా జీవించాలని మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో కరోనా బారిన పడకుండా పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఆశా వర్కర్లు లావణ్య రాజేశ్వరి అంగన్వాడీ టీచర్లు లక్ష్మి సుజాత కారోబార్ కుమ్మరి శ్రీనివాస్ లు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి యజమాని తమ కుటుంబ సభ్యులలో ఎవరికైనా జ్వరం దగ్గు జలుబు ఆరోగ్య సమస్యలు వచ్చిన వారి వివరాలు తెలపాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో రోగ లక్షణాలను గుర్తిస్తే సరైన మందులతో నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు. జబ్బు ముదిరాక డాక్టర్ వద్దకు వెళితే చికిత్సకు స్పందించకపోవచ్చని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ప్రతి ఇంటికి తిరిగి అనారోగ్యానికి గురైన వారిని గ్రామ పంచాయతీ సిబ్బంది గుర్తిస్తారని ఉద్ఘాటించారు.

## అర్హులందరూ బూస్టర్ డోస్ తీసుకోవాలి

**మర్పల్లి ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణారావు**



వికారాబాద్ బ్యూరో 21 జనవరి ప్రజా పాలన : కరోనా మహమ్మారి నిర్మూలనే లక్ష్యంగా అర్హులైన వారు బూస్టర్ డోస్ తీసుకోవాలని మర్పల్లి మండల ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణా రావు సూచించారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ పీహెచ్సీ సెంటర్లో మండల అధికారులు సిబ్బంది బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి డోసు వ్యాక్సినేషన్ తీసుకున్నవారు రెండవ డోసును రెండవ రోజు వ్యాక్సిన్ తీసుకున్నవారు బూస్టర్ డోస్ వాక్సినేషన్ తీసుకోవాలని సూచించారు. ఒమిక్రాన్ తీవ్ర రూపం దాల్చక ముందే జాగ్రత్త వహించాలని హితవు పలికారు. పట్లూరు గ్రామంలోని వైకుంఠ గ్రామాన్ని పరిశీలించారు. వైకుంఠధామంలో పచ్చని చెట్లతో కళకళలాడాలని పేర్కొన్నారు. వైకుంఠధామంలోని మొక్కలకు గ్రామ సర్పంచ్ దేవర దేశి ఇందిర అశోక్ తో కలిసి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్, ఏపిఓ అంజిరెడ్డి, గ్రామ కార్యదర్శి సంతోష, టిఏ విఠల్, టిసి విష్ణు, పిసి లక్ష్మి కాంతం, వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ




కొడిమ్యాల, జనవరి 21 ( ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల 13వ వార్డు లో గల (సంగ యాది ఇంటి సందులో) డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏలేటి మమత, నరసింహారెడ్డి, ఎంపీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శి మహేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు దీ కొండ చంద్రశేఖర్, కోలకాని పుష్పలత, మొగిలి రాకేష్, గడ్డం శ్వేతా లక్ష్మారెడ్డి, కాయిత జలజ, రాజు మరియు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అనిత అన్నారు. శుక్రవారం తాండూర్ ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు . కరోనా వ్యాధితో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు తాండూర్ జెడ్పిటిసి సభ్యురాలు మంజుల మాట్లాడుతూ సమీక్ష సమావేశాలు సమస్యగానే మిగిలిపోతుంది అన్ని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ,ఇకనైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యా వైద్య ఆరోగ్య జాతీయ గ్రామీణ ఉపాధి పథకం తదితర సమస్యలపై ప్రజా సమస్యలపై సమీక్షించారు . ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు రవీందర్ గౌడ్ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి ఇ రతన్ పంచాయతీ ఈ సుదీర్ ఎంపిటిసిలు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చేస్తా: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రజా పాలన (జనవరి 21) :శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ కాలనీ లో ప్రజా సమస్యలపై బస్తీ బాట లో భాగంగా కాలనీలో సమస్యల గురించి ప్రజలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి, నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఎన్టీఆర్ నగర్ లో డ్రైనేజి, సీసీ రోడ్డులు, వీధి దీపాల పనితీరుపై తనిఖీ చేశారు. జి.హెచ్.ఎం.సి అధికారులకు ఫోన్ చేసి డ్రైనేజి, సిసి రోడ్లు, మురికి కాలువల పనుల గురించి మాట్లాడే తక్షణమే పనులు మొదలు పెట్టాలని ప్రజల ముందు ఫోన్ చెయ్ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించరు. గచ్చిబౌలి డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న సంప్రదించాలని నా ఇంటి సమస్య భావించి మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు , నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో ఏ ఈ ఓ రాహుల్‌కు సన్మానం



మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం రాయపట్నం గ్రామంలో వ్యవసాయ అధికారికి రాహుల్ టాన్సర్ అయినందున సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసినారు సర్పంచ్ సుశీల ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అధికారిగా మంచి పేరు తెచ్చుకున్న రాహుల్ ట్రాన్స్ఫర్ కావటం మనమందరం కలిసి ఘనంగా సన్మానం చేసుకోవటం శుభపరిణామం ఆయన ఎక్కడ ఉన్నా ఆ పదవికి ప్రజలతో మమేకమై అధికారి అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీత ఉపసర్పంచ్ పుల్లారావు ఏఎన్ఎం విజయ్ కుమార్ ఏవో శ్రీనివాస్ గ్రామ రైతులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## మీనవోలు గ్రామ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్ కమిటీ ఎన్నిక



ఎర్రుపాలెం జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఎం ఎస్ ఎఫ్ కమిటీ నిర్మాణం జరగాలని నిర్ణయం ప్రకారం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో ఎం ఎస్ ఎఫ్ కమిటీ తో పాటు ఎమ్మార్పీఎస్ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ ఎఫ్ నాయకులు కూరపాటి సునీల్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని వర్గీకరణ ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమని ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని మాట్లాడడం జరిగింది. అనంతరం కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోడి పల్లి మహేష్ మాదిగ, కమిటీ సభ్యులుగా భాగ్య రావు మాదిగ, జమలయ్య మాదిగ, ఆనందరావు మాదిగ, శ్రీను మాదిగ,మాధవరావు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, ప్రభాకర్ మాదిగ, చిన్న నారాయణ మాదిగ, దావీదు మాదిగ, చిన్నోడు మాదిగ, ప్రభాకర్ మాదిగ, కోటేశ్వర మాదిగ అశోక్ మాదిగ. ఎం ఎస్ ఎఫ్- గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కుక్కల అఖిల్ మాదిగ, కమిటీ సభ్యులుగా వినోద్ మాదిగ, రవీందర్ మాదిగ, విలియం కేరి మాదిగ, వినయ్ మాదిగ, ప్రవీణ్ మాదిగ, వెంకటరత్నం మాదిగ, కిషోర్ మాదిగ, సందీప్ మాదిగ, పురుషోత్తం మాదిగ, సుబ్బారావు మాదిగ, విజయ్ మాదిగ, సుబ్బారావు మాదిగ, విజయ్ మాదిగ, ప్రభాకర్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు




ఇబ్రహీంపట్నం జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం లోని ఉప్పరి గూడా గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో అనారోగ్యంతో ఉన్న నరాల జంగయ్య తండ్రి పోచయ్య నల్లోల కృష్ణ తండ్రి పోచయ్య వీరిద్దరికి సీఎం సహాయనిధి నుంచి రెండు లక్షలు మరియు ఒక లక్ష ఎల్ ఓ సి సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు ప్రధాన కార్యదర్శి గంగిడి భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది .అనంతరం సుమారు 20 లక్షల రూపాయలతో గ్రామంలోని పలు వార్డుల్లో గ్రామ పంచాయతీ నిధుల నుంచి సిసి రోడ్ల నిర్మాణం కొరకు సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ భవనం పూర్తి చేయుటకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ శ్రీ శ్రీ మల్లన్న గుడి ప్రాంగణంలో బోరు వేయడం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఇంద్రసేనా రెడ్డి, ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పద్మమ్మ, లలిత, శ్రీ వేణి, శశిరేఖ, అనిత, మహేందర్, మరియు కోఆప్షన్ సభ్యులు గోపాల్ ,సురేందర్ రెడ్డి, కార్యదర్శి రిషిక నేత, కారోబార్ నరసింహ, మరియు తెరాస నాయకులు రమేష్, వెంకటేష్, యాదవ్ చంద్రశేఖర్, జంగయ్య, యాదవ్ బుగ్గ రాములు మల్లేష్, యాదవ్ హరికృష్ణ, రవీందర్, నరసింహ, మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నరాల రఘు, సభ్యులు మరియు గ్రామ పెద్దలు యాదగిరి రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేష్, పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, జన్మం రెడ్డి, యాదయ్య, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు చేయొద్దు

### బివిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు



వికారాబాద్ బ్యూరో 21 జనవరి ప్రజా పాలన : దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి ఈ నెల 12న జారీ చేసిన నోటిఫికేషన్ తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తున్న వికలాంగుల ఆశలను నీరుగార్చారని విమర్శించారు. తమ వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా పాఠశాల కళాశాల మెట్లు ఎక్కి ఉద్యోగాలు వస్తాయని ఆశాగా ఎదురు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ దూర ప్రాంతాల నుంచి సైతం ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యోగం కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. తమకు బ్యాక్లాగ్ ఉద్యోగాల్లో ఉద్యోగం వస్తుందని ఆశగా ఎదురు చూసిన వికలాంగుల ఆశలను అడియాశలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసి తొమ్మిది రోజులు అయిన తర్వాత అకస్మాత్తుగా నోటిఫికేషన్ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటన విడుదల చేయడం వికలాంగుల సమాజాన్ని హేళన చేయడమేనని విమర్శించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని వెంటనే వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఆసరా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న పింఛన్ దారులకు దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు నూతన పింఛన్లు విడుదల చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే నూతన ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వికలాంగుల పింఛన్ ను 10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## మండలంలో ఇంటింటి సర్వేలు ప్రారంభం



వెల్గటూర్, జనవరి 21(ప్రజా పాలన ప్రతినిధి). : వెల్గటూర్ మండలంలో ఇంటింటి జరం సర్వేలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం వైద్య సిబ్బంది మరియు అధి. కారులు, అంగన్వాడీలు, ఐ.కె.పి సిబ్బందితో కలిసి పారిశుధ్య కార్మికులు జ్వరం సర్వేలు నిర్వహించారు. మండలంలోని ముత్తూనూర్ గ్రామంలో సర్పంచ్ అనుమల తిరుపతి సర్వేను ప్రారంభించారు. గ్రామములో వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి దిశగా కోవిడ్ టీకా వేసుకునేందుకు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. పారిశుధ్య సిబ్బంది తో వాడవాడలా బ్లీచింగ్ పౌడర్ వెదజల్లుతూ దోమలు ఈగలు లేకుండా తగు జాగ్రత్తలను తీసుకుంటున్నారు. ఇంటింటి సర్వేలను కప్పు రావు పేట గ్రామంలో తహసిల్దార్ ఎం రాజేందర్, వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్, గుల్లకోటలో మండల అభివృద్ధి అధికారి సంజీవరావు, ఎం.పీ.ఓ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ రెడ్డి, మండలంలోని వారికి కేటాయించిన గ్రామంలో ఇంటింటి సర్వే లో పాల్గొని ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు చేశారు.

## మధిర మున్సిపాలిటీ సర్వేనెంబర్ 163 లో లబ్ధిదారు సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం



మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ నందు నివాసం ఉంటున్న ఎస్సీ ఎస్టీ బిసి పేదలకు 2014 సంవత్సరంలో స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అప్పటి తాసిల్దార్ సమక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసి పట్టాలు అందించినారు లబ్ధిదారులకు 2017లో స్థలాలు అప్పగించడం జరిగింది. ఇప్పటివరకు పేదలు నివసించుటకు నివాసయోగ్యంగా ఉండుటకు ఎటువంటి చర్యలు కల్పించకపోవడం చేత అట్టి స్థలాల్లో నివాసం ఏర్పరచుట అనువుగా రోడ్లను, విద్యుత్ ,నీటి సదుపాయం కల్పించాలని కోరుతూ బాధ్యులు మధిర పర్యటనకు విచ్చేసిన కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు తాసిల్దార్ఆదేశించడం జరిగింది. దివంగత మేకల వెంకటేశ్వరరావు నిరంతర పోరాట ఫలితంగా పేదలకు పట్టాలు సాధించడం జరిగిందని దానిలో పేదలు ముళ్ళ పొదలు చెట్లు తీసి గుడిసెల ఏర్పరచుకుంటున్నారు వారు నివసించుటకు అనువైన రోడ్డు నిర్మాణం, విద్యుత్ సౌకర్యం నీటి వసతి కల్పించాలని కీర్తిశేషులు మేకల వెంకటేశ్వరరావు కుమారుడు ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మేకల రాజా కలెక్టర్ కి వినతిపత్రం అందించి అభ్యర్థించడం జరిగింది.

## ప్రసిద్ది పొందుతున్న శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం కు దారి లేక అవస్థ



రాయికల్, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి)బీ రాయికల్ మండలం లో భూపతిపూర్ గ్రామములో నక్కల గుట్ట మీద కొలువైన శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయం, నిత్యం ఎంతో మంది భక్తులతో కిటకిటలాడుతు, వారు కోరుకున్న కోరికలు తీరుస్తూ , కొంగు బంగారమైన స్వామి వారి దేవస్థానానికి సరియైన రోడ్డు లేక భక్తుల వాహనా లకు,రాకపోకలకు చాలా ఇబ్బంది గామారింది. చెన్నమనేని కృష్ణారావు దంపతుల సహాయంతో ,ఎంతోమంది దాతల సహాయ సహకారం అన్ని హంగుల తో నిర్మాణం చేసుకున్న ఆలయానికి ఈ రోడ్డు సమస్యగా మారింది .ప్రజా ప్రతినిదులకు ,నాయకులకు ఎన్నిసార్లు విన్నవించు కున్న ఫలితం లేకుండా పోయింది ఇకనైనా స్పందించి 100 మీటర్ల రోడ్డు నిర్మాణం చేపడితే భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని ఆలయచైర్మన్ సంకోజు మహేష్ బాబు ,అర్చకులు వెంకటరమణ , వెంకట కృష్ణ మరియు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## చేర్ల కొండాపూర్ గ్రామానికి శవ పాడె విరాళం



రాయికల్ , జనవరి 21(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం లోని చేర్ల కొండాపూర్ గ్రామం లో మాజీ సర్పంచ్ స్వర్గీయ ఆకుల లక్ష్మీరాజము జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు ఆకుల గంగారెడ్డి స్టీల్ తో శవ పాడెను తయారు చేయించి గ్రామానికి విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఆకుల రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ జ్యోతి సాయిరెడ్డి, వార్డ్ మెంబర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రజక సంఘం భవనానికి నిధులు: సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్, జనవరి 21 (ప్రజపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం లోని గుల్లకోట గ్రామ రజక సంఘ భవనానికి డి.ఎం.ఎఫ్.టి నిధులతో 4.60 ప్రొసిడింగ్ ను గ్రామ రజక సభ్యులకు శుక్రవారం రోజు కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి గౌడ్, రజక సంఘం అధ్యక్షులు కాటూరి లచ్చయ్య, లింపల్లి పోచయ్య, కాం పెల్లి రాయమల్లు, కాంపల్లి సంపత్, బూరుగుపల్లి తిరుపతి, లింగంపల్లి బక్క వ, జనం కోసం స్వచ్ఛంద సేవ వ్యవస్థాపక అధ్యక్షులు లింగంపల్లి చందు నిధుల మంజూరు ప్రొసిడింగ్ అందించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు:పొనుగోటి శ్రీనివాసరావు



వెల్గటూర్, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) : నిజామాబాద్ కామారెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వెల్గటూర్ మాజీ ఎం.పి.పి తె.రా.స రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ కవిత నివాస గృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

మేము మక్కగడక నుండి వరి అన్నానికి, నువ్వుల నూనెనుండి పల్లి నూనెకు మారడం వెనుక మా ఇష్టాయిష్టాల కన్నా సామాజిక పరిణామాల ప్రభావమే ఎక్కువ. నూనె మిల్లులు వచ్చాక పల్లి నూనె కోసం పంటలు పెరిగాయి. నువ్వుల పంట, ఆముదాల పంట తగ్గింది. కరెంటు వచ్చాక డీజిల్ పంపులు వచ్చాక బావులు తవ్వి పెరళ్లను పొలాలుగా మార్చి వరి పండించారు. అలా వరి ధాన్యం పంట పెరిగింది. తరువాత నీళ్లు లేని మిర్చి పండించడం మొదలైంది. పత్తి, జొన్న క్రమంగా తగ్గాయి. మక్కలు మాత్రం అలాగే కొనసాగాయి.

నడక నుండి సైకిళ్లకు, నడక నుండి బస్సులకు, ఎడ్లబండి నుండి బస్సులకు తొందరగానే మార్పు జరిగింది. కానీ ఎడ్లబండి నుండి ట్రాక్టర్లకు మారడానికి చాలాకాలం పట్టింది. మట్టిగోడల గుడిసెల తాటికమ్మలు రెండేళ్ల కోసారి మా ఇంటిముందు కప్పేవాళు. గూన ఇల్లు కుమ్మరి గూన కోసం లింగంపల్లి వెళ్లి బొంగుకు గూనలు తగిలించి మోసుకొని వచ్చే వాళ్లం. తారసు ఇటుక, సున్నంతో బంగ్లాలు కట్టేవాళ్లు. ఇటుకతో గోడలు కట్టడం అప్పటికి అభివృద్ధికరమైన అంశం. కానీ తాత ఇటుక గోడలు కన్నా మట్టిగోడలే గట్టి అంటుండే వాడు.

అమ్మ వారానికోసారి తలకు నువ్వుల నూనె అంటి శరీరమంతా నూనెతో మర్దన చేసి తలంటు స్నానం చేయించేది. రోజూ నువ్వుల నూనె పెట్టి తల దువ్వుకునే వాన్ని. తలలో దుమ్ము పేరుకొని ముక్క వాసన పట్టేది. అమ్మ చెవుల్లో వద్దన్నా నూనె వేసేది. చెవుల్లో నూనె ఎందుకు అంటే రాట్నం చూపించి రాట్నంలో వుండే కండెలు చుట్టే చోట నూనె వేస్తే చప్పుడు కాకుండా మెత్తగా ఎలా తిరుగుతుందో నూనె వేయకపోతే ఎలా కీచుకీచు మంటుందో అలా నూనె వేయకపోతే చెవులు గిల్లుమంటాయని చెప్పేది. నూనెకు దుమ్ము అంటుకొని చెవుల్లో జివిలి (గుబిలి) తయారయ్యేది. పుల్లలతో చెవులు గెలికితే రక్తం వస్తుండేది.

అమ్మ మంగలిషాపు కాడికి తానే వచ్చి ఎలా కటింగ్ చేయాలో చెప్పేది. ఆ కటింగ్‌ను స్నేహితులు వేళాకోళం చేసే వాళ్లు. కటింగ్‌కు 12 పైసలు. పండగకు అంగీలు, లాగులు కుట్టించడానికి కూడా అమ్మనే వచ్చేది. హనుమాండ్ల వాళ్ల షాపు గద్దెల మీద కుట్టు మిషన్ పెట్టుకొని కూర్చునే ఆయన వద్ద కొలతలు ఇప్పించేది. బట్ట ఎక్కువ తీసుకొని దొంగిలిస్తారని అమ్మ జాగ్రత్తగా మా ముందే కత్తిరించమని అడిగేది. చెప్పిన టైమ్‌కు ఇవ్వకుండా దర్జీలు (మేరవాళ్లు) చాలాసార్లు తిప్పించుకునే వాళ్లు. ఏడుపు వచ్చేది.

దండెం మీది అంగీలు, లాగులు కట్టెల పొయ్యితో, పిడకల పొగతో పొగబారేవి. ఎంత ఉతికినా కాయబట్టి నీరుకాయ రంగు పోయేది కాదు. సన్‌లైట్ సబ్బు 45 పైసలు వుండేది. లైఫ్‌బాయ్ సబ్బు 55 పైసలు వుండేది. అయితే కొనడానికి పైసలెక్కడివి.

తాత తన ఖాతాదారుల దగ్గర పంటమీద కొన్ని వడ్లు కొనేవాడు. వాటిని ఎండవోసి పట్టిస్తే రెండు కుంచాలు వడ్లు, ఒక కుంచెడు బియ్యం అయ్యేవి. వీటిని మొదట్లో ఇంటివద్దే రోట్లో దంచేవాళ్ళు. తరువాత డీజిల్ ఇంజన్‌తో నడిచే హల్లర్ పాతగంజ్‌లో ఒకటి పెట్టడంతో మా తాత 50 కిలోల గంపలో తలపై మోసుకొని పోతుంటే నేను కూడా కొన్ని వడ్లను నెత్తిమీద మోసుకొని పోయి గిర్నీ పట్టించే వాళ్లం.

అమ్మకు భక్తి ఎక్కువ. దొరికిన దేవుళ్ల ఫొటోలు తెచ్చి పూజలు చేసేది. ఒంటిమీద దేవుడు వచ్చేది. ఏదో భాషలో తూలుతూ రాగం తీస్తూ మాట్లాడేది. తరువాత కొద్ది క్షణాలు స్పృహతప్పి పడిపోయేది. తరువాత మామూలు మనిషి అయ్యేది. అమ్మ పండరీపురం దేవుడు మన దేవుడు అనేది. కలలో తిరుపతి వెంకటేశ్వరస్వామి కనపడ్డాడు చూసిరావాలి అనేది. నీపేరు జమ్మికుంట దగ్గరి ఇల్లంతకుంటలోని శ్రీరాముల వారి దేవుని పేరుతో పెట్టుకున్నాం అని చెప్పేది.

మాకు చేయడానికి వ్యవసాయం లేకపోయె. బొంబాయి వెళ్ళి పని చేసే నాన్న లేడాయె. అమ్మ ఊర్లో వుండి ఏదో ఒకపని చేసుకొని పిల్లల్ని సాదుకోవాలె. ఈ ఆలోచనతో రెక్కల కష్టం మీద బతుకుతూ విద్య యొక్క ప్రాధాన్యతను అమ్మ గుర్తించింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# కరోనా కట్టడికి గ్రామస్తులు సహకరించాలి సర్పంచ్ మూల్పూరి స్వప్న



ఎర్రుపాలెం జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో ప్రస్తుతం విజృంభిస్తున్న కోవిడ్ థర్డ్ వెవ్ విషయంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ శైలజ కోరారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కరోనా కట్టడి పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 11న నుండి ప్రారంభమైన ఓమి క్రాన్ వేవ్ ఇంకా కొంతకాలం కొనసాగుతోందని డాక్టర్లు చెబుతున్నారని, మనం జాగ్రత్తగా ఉంటే డెల్టా ను,ఒమిక్రన్లను అధిగమించవచ్చునని అన్నారు. గత వారం రోజులుగా మండలంలోని అనేక గ్రామాల్లో కరోనా విజృంభిస్తుంది అని, ప్రజలు అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని అన్నారు. గ్రామస్తులు గుంపులుగుంపులుగా ఒకచోట చేరకుండా ఉండాలన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే బనిగండ్లపాడు పీహెచ్సీకి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. కరోనా లక్షణాలు ఉన్న వ్యక్తి బయట తిరగకుండా ఇంట్లోనే ఉండాలని అన్నారు. గ్రామస్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించి, శానిటీజర్ ను ఉపయోగించాలి అన్నారు. బయటికి వెళ్లి రాగానే శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోవాలి అన్నారు. కరోనా నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామస్తులు పంచాయతీ వారు సూచించిన విధంగా మాస్కు ధరించి, శానిటైజర్ చేసుకుంటూ, భౌతిక దూరాన్ని పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ శైలజ, గ్రామ కార్యదర్శి వి సురేష్ బాబు, ఎర్రుపాలెం సొసైటీ మూల్పూరి శ్రీనివాస రావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు మల్లిక, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బద్రు నాయక్ పై రౌడీషీటర్ ను వెంటనే తొలగించాలి: మురళి నాయక్, రమేష్ నాయక్



బోనకల్, జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బద్రు నాయక్ పై రౌడీషీటర్ ను ఎత్తివేయాలని తాసిల్దార్ కు మెమరండం అందజేసి నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు దశరధ నాయక్ ఆదేశానుసారం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రు నాయక్ పై అక్రమంగా బనాయించిన కేసులు వెంటనే తొలగించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. బద్రు నాయక్ వివిధ గిరిజన, సామాజిక మరియు ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఉన్నారు. ఇది సహించని అధికార పార్టీ, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్యాయంగా తన పై రౌడీషీట్ బదలాయించి ఒక సామాజిక కార్యకర్త ను గుండాగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న ఇలాంటి గొంతును నొక్కే ప్రయత్నం కూడా చేస్తున్నారని. ముమ్మాటికి అప్రజాస్వామిక చర్య దీనిపై ఉన్నత అధికారులు కూలంకషంగా చర్చించి బద్రు నాయక్ పై వేసిన రౌడీ షీటర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలియజేస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు బానోతు మురళి నాయక్, ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్ లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు త్రివేణి బాయి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, కార్యదర్శి ప్రవీణ్ నాయక్, జాయింట్ కార్యదర్శి ఉదయ్ నాయక్ గుగులోతు గోపీనాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ పరిధిలో సుడిగాలి కలెక్టర్ గౌతమ్ పర్యటన



మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ముందుమార్కెట్ మటన్ చికెన్ మరియు ఫిష్ కూరగాయులు అన్ని ఒకే చోట దొరికే మార్కెట్ఏర్పాటు పైప్రధానంగాఅధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.ఈ సందర్భంగా వివిధ



రకాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చిన ప్రజలుమున్సిపాలిటీలో ఖాళీగా డబ్బి కోట్లు ఉండకుండా చూడాలని కమిషనర్ కి సూచించిన కలెక్టర్.అధికారుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. అదేవిధంగా మున్సిపాలిటీ పల్ను సమస్యలపై ప్రజలు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమాల్లో ప్రజలు అధికారులు డిప్యూటీ తాసిల్దార్ రాజేష్, ఆర్య 1 జై కృష్ణ కమిషనర్ రమాదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి భాస్కర్ ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఎం ఈ ఓ వై ప్రభాకర్, ప్రభుత్వ వైద్యులు అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు ఉన్నారు.

## ఇంటింటి ఆరోగ్యం జిల్లా అధికారి డాక్టర్ రాజేష్ మధిర మండలం లో కృష్ణాపురం గ్రామ పంచాయతీ పర్యటన



మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం కృష్ణాపురం గ్రామ పంచాయతీలో ఇంటింటా ఆరోగ్యంపై జిల్లా అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణప్రభుత్వ ఆ దేశముల ప్రకారము ఈ రోజు నుంచి వైద్య ఆరోగ్య సిబ్బంది ,గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహిస్తున్న కొవిడ్ సర్వేను కృష్ణాపురం గ్రామంలోపరిశీలించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రజలు భయపడవలసిన పనిలేదని, మాస్కు ధరించాలని ,జలుబు, జ్వరం, దగ్గు లక్షణాలు కనిపించిన వెంటనే ఆశ కార్యకర్త దగ్గర ఉన్న మెడికల్ కిట్ తీసుకొని ఇంటిదగ్గర వాడుతు ఏడు రోజులు ఇంటివద్దే ఉండాలని, రెండు డోసులు టీకా తప్పనిసరిగా తీసుకోవాలని తెలియ పరచినారు.. వీరితో మాటూరు పేట వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ , మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్,మండలడెవలప్మెంట్ అధికారి విజయభాస్కర్ రెడ్డి , శాస్త్రి, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి భాస్కరరావు పాల్గొన్నారు..

## కరోనా పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు వహించాలి

**కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్**



మేడిపల్లి, జనవరి 21 (ప్రజాపాలన ప్రతినిధి) :కరోనా పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకుంటూ, ఫీవర్ సర్వేకు ప్రతి ఒక్కరు వైద్య సిబ్బందికి సహకరించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సుభాష్ నాయక్ సూచించారు. ఈమేరకు డివిజన్లోని కాకతీయనగర్ మార్వెల్ హైట్స్ అపార్ట్మెంట్లో ఇంటింటా కార్పొరేటర్ సుభాష్ నాయక్ వైద్య సిబ్బందితో కలిసి ఫీవర్ సర్వే చేయించారు. ఫీవర్ ఉన్న వాళ్లకు వైద్య సిబ్బంది మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మరియు కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి బాలరాజ్, డివిజన్ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జె జహంగీర్, మార్వలెస్ అపార్ట్మెంట్ అధ్యక్షులు సందీప్ మరియు వార్డ్ ఆఫీసర్ గోవింద్, హెల్త్ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

సారంగాపూర్, జనవరి 20 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మాండల్ ఎస్సై రామకృష్ణ నూతనంగా నియామకం కావడంతో బుధవారం రోజున సారంగాపూర్ ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

## తూటికుంట్ల గ్రామంలో పార్టీ ఫండ్ చెక్కు ను అందజేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



బోనకల్, జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన గడ్డం వెంకటేశ్వర రావు కుమారుడు ప్రశాంత్ గత సంవత్సరం మరణించినారు. వారికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందువలన పార్టీ ఫండ్ చెక్కు రెండు లక్షల రూపాయలు మంజూరు అయినవి. ఈ చెక్కును జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు , జిల్లా కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరావు, రైతు బంధు సమితి కన్వీనర్ వేమూరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా, మండల కమిటీ సభ్యులు వెనిగళ్ళ మురళి , సాధినేని శ్రీనివాస్ రావు, తమ్మారపు బ్రహ్మం, గ్రామ అధ్యక్ష ,కార్యదర్శి పాపినేని కృష్ణ, సురేంద్ర, రైతు గ్రామ కన్వీనర్ కంచర్ల అచ్చయ్య, వార్డు నెంబర్లు సుధాకర్, నాగేశ్వరరావు, పాపినేని రవి, గార్లపాడు అధ్యక్షులు రాజారావు,పెద్ద బీరవెల్లి కార్యదర్శి రెడ్డిపోయిన ఉద్దండు, గ్రామ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, తన్నీరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధులు కేటాయింపు పై కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం అందించిన సైదిల్లీ పురం సర్పంచ్ చిట్టి బాబు




మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం సైదాలపురం గ్రామ సర్పంచ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై కలెక్టర్కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వం నుంచి ఎటువంటి గ్రామ పంచాయతీ నిధులు ఉండట్లేదని తక్షణమే గ్రామ సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులు త్వరగా నిధులు మంజూరు చేయించానని వారు తెలిపారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పంచాయతీలను చిన్న చిన్న గ్రామపంచాయతీలు గా విభజించి పంచాయతీ నుంచి నిధులు ఇవ్వక వచ్చే నిధులు పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ కి వీధిలైట్లు కరెంట్ బిల్లు కు సరిపోతున్నాయి అభివృద్ధి అని చెప్పి నిధులు ఇవ్వటం లేదు నిధులు లేక సర్పంచులు ఎకరాలు అమ్ముకోవాల్సి వస్తుంది ఈ విషయమై కలెక్టర్ గారు కలెక్టర్ గారి దృష్టికి సై దిల్లి పురం గ్రామం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు తీసుకెళ్లడం జరిగింది.

## మడుపల్లి 7వ వార్డులో ప్రారంభమైన జ్వరం సర్వే



మధిర జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో కరోనాను గత రెండు దశలలో ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒకసారి జ్వరం సర్వే చేపట్టాలి అనే ధృడ సంకల్పంతో కెసిఆర్ , ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆదేశాలతో, ఈరోజు నుండి మధిర మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ లింగాల కమల్ రాజు ఆదేశాలతో, మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత జయాకర్,కమీషనర్ రమాదేవి నేత్రుత్వంలో మడుపల్లి 7వ వార్డులో 7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ. కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో జ్వరం సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ కా. ని. కార్యదర్శి మేడికొండ. కిరణ్, 7వ వార్డ్ ఇంచార్జి ఆర్. గోపి, ఆశ వర్కర్స్ మరియు మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటింటి పరీక్షలు



శేరిలింగంపల్లి -ప్రజా పాలన (జనవరి 21) :హాఫీజ్ పెట్, మాదాపూర్ డివిజన్ పరిధిలో నేటి నుండి చేపట్టిన ఫీవర్ సర్వేపై సంబంధిత అధికారులు శానిటేషన్ ఎస్.ఆర్.పి మహేష్,ఎంటోమొలజీ గణేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఆరోగ్యమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని,నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి ఫీవర్ సర్వే చేపట్టడం జరుగుతుందని,హాఫీజ్ పెట్ మాదాపూర్ డివిజన్ పరిధిలో శుక్రవారం రోజు నుండి ఫీవర్ సర్వే చెప్పటడం జరుగుతుందని,హొమ్ ఐసోలాషన్ మరియు కారోన టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని,ఫీవర్ సర్వేలో లక్షణాలు ఉన్న వారికి కారోన కిట్లు అందజేయడం జరుగుతుందని,ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కోరారు



## నేచురల్ స్టార్ నానికి దక్కిన మెగా గౌరవం



నేచురల్ స్టార్ నాని నటించిన ప్రతిష్టాత్మక చిత్రం శ్యామ్ సింగ రాయ్. రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో హీరో నాని రెండు విభిన్నమైన పాత్రల్లో నటించిన ఆకట్టుకున్నారు. ఓ పాత్రలో ఫిల్మ్ మేకర్ వాసుదేవ్ గా మరో పాత్రలో శ్యామ్ సింగ రాయ్ గా నాని పలికించిన హావ భావాలు ప్రేక్షకులతో పాటు సినీ సెలబ్రిటీలనీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. డిసెంబర్ 24న తెలుగు తమిళ మలయాళ కన్నడ భాషల్లో ఏక కాలంలో విడుదలైన ఈ చిత్రం యునానిమస్ గా సూపర్ హిట్ టాక్ ని సొంతం చేసుకుంది.వసూళ్ల పరంగానూ నాని నటించిన గత చిత్రాలకు మించి భారీ వసూళ్లని రాబట్టి సంచలనం సృష్టించింది. ఇందులో నాని పోషించిన శ్యామ్ సింగ రాయ్ దేవదాసిగా రోజీ పాత్రలో నటించిన సాయి పల్లవి గురించి ప్రతీ ఒక్కరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. కోల్ కతా నేపథ్యంలో టైమ్ ట్రావెల్ కథగా సరికొత్త కథగా రూపొందిన ఈ చిత్రం విడుదలై దాదాపు నెల రోజులు కావస్తున్నా ఈ మూవీ పై క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. తాజాగా ఈ మూవీని ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో ఈ శుక్రవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రంపై ప్రశంసలు కురిసిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే వుంది. ఇటీవల ఈ చిత్రం పై స్టార్ హీరో మెగా పవర్ స్టార్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇప్పటి వరకు నాని సాయి పల్లవిల కెరీర్ బెస్ట పెర్ఫార్మెన్స్ ని ఈ మూవీలో ప్రదర్శించారని కొనియాడారు రామ్ చరణ్. అంతే కాకుండా ఇతర పాత్రల్లో నటించిన కృతిశెట్టితో పాటు లాయర్ గా కీలక పాత్రలో నటించిన మడోన్నా సెబాస్టియన్ ని కూడా అభినందించారు.తాజాగా ఈ జాబితాలో మెగాస్టార్ చిరంజీవి కూడా చేరారు. ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా తిలకించిన మెగాస్టార్ చిరంజీవి దంపతులు హీరో నేచురల్ స్టార్ నానిని తమ ఇంటికి ఆహ్వానించి ఆతిథ్యాన్నిచ్చి ప్రత్యేకంగా అభినందించడం విశేషం. ఈ మధ్య కాలంలో మెగాస్టార్ ఫ్యామిలీ ఓ హీరోని ఇంటికి పిలిచి ఆతిథ్యాన్నిచ్చి మరీ అభినందించడం ఇదే ప్రప్రథమం కావడంతో నేచురల్ స్టార్ కి మెగా ఫ్యామిలీ దంపతుల అభినందలన రూపంలో అరుదైన గౌరవం దక్కిందని ఇండస్ట్రీలో చెప్పుకుంటున్నారు.మెగాస్టార్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన నేచురల్ స్టార్ నాని ప్రత్యేకంగా మెగా దంపతులు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ తో కలిసి తన సినిమా సంగతుల్ని పంచుకున్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట సందడి చేస్తోంది.

## ఆస్కార్స్ లిస్ట్ లోకి సూర్య "జై భీమ్"




సూర్య ప్రధాన పాత్రలో టి. జే. జ్ఞానవేల్ దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం జై భీమ్. ఈ చిత్రం డైరెక్ట్ డిజిటల్ గా అమెజాన్ ప్రైమ్ వీడియో లో విడుదల అయ్యి సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. సినీ పరిశ్రమ కి చెందిన పలువురు ప్రముఖుల నుండి, విమర్శకుల నుండి ప్రశంసలు దక్కించుకున్న ఈ చిత్రం ఇప్పటికే ఆస్కార్స్ లిస్ట్ లో చేరడం జరిగింది. గతేడాది సూర్య హీరోగా నటించిన సూరారై పొట్రు చిత్రం కూడా ఆస్కార్స్ లిస్ట్ లో చేరిన సంగతి అందరికి తెలిసిందే.సూర్య వరుస చిత్రాలు ఆస్కార్స్ కి ఎంపిక అవ్వడం పట్ల అభిమానులు ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 276 చిత్రాలు 94 వ అకాడమీ అవార్డు నామినేషన్ లో ఉన్నాయి. 2 డి ఎంటర్ టైన్మెంట్ పతాకం పై జ్యోతిక, సూర్య లు సంయుక్తంగా నిర్మించడం జరిగింది.

## మాది జన్మజన్మల కలయిక.. ఆ దేవుడే మమ్మల్ని కలిపాడు



'సింహా' 'లెజెండ్' తర్వాత నటసింహం నందమూరి బాలకృష్ణ – దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కిన హ్యాట్రిక్ మూవీ "అఖండ". డిసెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళు రాబట్టింది. ఈ సినిమా విజయవంతంగా 50 రోజులు పూర్తి చేసుకోవడంతో అభిమానుల కేరింతలు ఆనందోత్సావాల మధ్య అఖండ చిత్రం అర్థ శతదినోత్సవ వేడుక జరిగింది. గురువారం నాడు సాయంత్రం హైదరాబాద్ లోని ఆర్.టి.సి. క్రాస్ రోడ్ లో గల సుదర్శన్ 35.ఎం.ఎం. థియేటర్ ఇందుకు వేదికైంది. ప్రేక్షకులతో కలిసి బాలయ్య – బోయపాటి శ్రీను – నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి 'అఖండ' చిత్రాన్ని చూశారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. "ఆర్.టి.సి. క్రాస్ రోడ్ కు వస్తుంటే మా రామకృష్ణ స్టూడియో జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయన్నారు. స్టూడియోలో నాన్నగారి కోసం టిఫిన్ తీసుకు వచ్చేవాడినంటూ అప్పటి రోజులను ప్రేక్షకులకు తెలియజేశారు. మరోవైపు 'సమరసింహారెడ్డి' శతదినోత్స వేడుకకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. 'అఖండ' చిత్ర విజయాన్ని గురించి ప్రస్తావిస్తూ.. ఇది ప్రేక్షకులు ఇచ్చిన విజయం. మా టీమ్ సమిష్టి కృషి అని అన్నారు."శివుడు భక్తుడిగా నేను చేసిన అఖండలోని పాత్ర నాన్నగారు చేసిన పాత్రలు గుర్తు చేసుంటూ వాటిని పోషించాను. మొన్ననే సంక్రాంతి పండుగ జరుపుకున్నాం. ఇప్పుడు అఖండ పండుగ ఇది. కోవిడ్ సమయంలో థియేటర్లకు ప్రేక్షకులు వస్తారోరారో అనుకున్న సమయంలో తీర్థయాత్రలకు వచ్చినట్లు థియేటర్లకు జనాలు వచ్చారు. ఇది ఆంధ్ర తెలంగాణే కాదు కర్నాటక మహారాష్ట్ర ఒరిస్సా.. అలాగే యావత్ ప్రపంచ పండుగ అఖండ అర్థ శతదినోత్సవం. ఈ వేడుకను పలుచోట్ల అభిమానులు జరుపుకుంటున్నారు. అందుకు గర్వంగా వుంది""ఈ సినిమా విజయాన్ని చేసేలా సహకరించిన ఆది దంపతులకు కృతజ్ఞతలు. ఇక బోయపాటి శ్రీను నా కాంబినేషన్ హాట్రిక్. మా కలయిక జన్మజన్మలది. అందుకే ఆ దేవుడే మమ్మల్ని కలిపాడు. మానవ పుట్టుకలో ఒకరో ఇద్దరినో స్నేహితులుగా ఇస్తారు. కానీ మాకు కోట్లాది మంది అభిమానులను సంపాదించేలా భగవంతుడు చేశాడు. నేను ఏది చేసినా అభిమానులు ప్రోత్సహిస్తూనే వున్నారు. నాకు నాన్నగారు ఆదర్శం. ఈ అఖండ విజయం తెలుగు చలన చిత్ర పరిశ్రమ విజయం""ఈ సినిమాలో తీసుకున్న అంశం హిందూ సమాజం ధర్మం పద్ధతులు. వాటిజోలికి ఎవరైనా వస్తే దేవుడు అఖండలా వచ్చి వారికి బుద్ధి చెబుతాడు. కలుషితమైపోయిన సమాజానికి ప్రక్షాణనగా ఈ సినిమా వుంది. ఇంత అద్భుతమైన విజయానికి కారకులు అభిమానులు ప్రేక్షకులే. ఇది పాన్ ఇండియా సినిమా కాదు. పాన్ వరల్డ్ సినిమా. ఇక తమన్ సంగీతం ఈ చిత్రానికి అదరగొట్టేలా చేసింది. రిలీజ్ కాకముందు ఈ సినిమా గురించి గొప్పగా చెప్పుకున్నారు. రిలీజ్ అయ్యాక థమన్ సంగీతంలా అదిరింది అన్నారు""తెలుగు పరిశ్రమ ఇలాగే మూడు పువ్వులు ఆరుకాయలుగా వుండాలి. అఖండ సినిమాను థియేటర్లలో చూసి ఎంతో పెద్ద ఘనవిజయాన్ని సాధించారు. అదే విధంగా రేపు సాయంత్రం 6గంటల నుంచి డిస్నీ ప్లస్ హార్ట్ స్టార్ లో కూడా చూసి ఎంజాయ్ చేయండి" అని బాలయ్య తెలిపారు. అనంతరం 'అఖండ' 50 రోజుల జ్ఞాపికలను ఎగ్జిబిటర్లకు పంపిణీదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నైజాం పంపిణీదారుడు శిరీష్ రెడ్డి – సుదర్శన్ థియేటర్ అధినేత బాల గోవిందరాజు – మేనేజర్ బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో అలాగే అభిమానుల అండతో తెలుగు ప్రేక్షకుల అండదండలతో బాలయ్య బాబు నా మీద పెట్టుకున్న నమ్మకంతో ఈ సినిమాకు సహకరించిన నిర్మాతలకూ అఖండ విజయం సాధించి పెట్టింది. దాదాపు వందకుపైగా థియేటర్లలో ఆడుతోంది. మంచి సినిమా తీస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని నిరూపించారు. ఈ విజయం నందమూరి అభిమానులది. తెలుగు ప్రేక్షకులది. తెలుగు పరిశ్రమది. ఈ విజయాన్ని ఎన్.టి.ఆర్.గారికి అంకితమిస్తూ మా కాంబినేషన్ ఎప్పుడు తీసినా మీ ఆదరాభిమానాలు వుండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. "నందమూరి కుటుంబానికి ప్రేక్షకులకు నమస్కారాలు. మీ అభిమానాన్ని యాభైరోజులు ఏకధాటిగా చూపించారు. అందుకే కృతజ్ఞతలు తెలిపేందుకు మీ ముందుకు వచ్చాం. మనం ఏదైనా కల కంటే అది నిజమైతే ఆనందంగా వుంటుంది. నిజాయితీగా చెబుతున్నా.. ఇలా అఖండ సినిమా విడుదల అవుతుందనీ.. యాభై రోజులు ఆడుతుందనీ.. ఇంకా థియేటర్లలో కొనసాగుతుందని కానీ నేను కానీ ఎవరూ కానీ కల కనలేదు. ఆ కలను నిజంచేసిన ప్రతి ఒక్కరినీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నా. ముందుముందు ఇలాగే మీ అభిమానం ఉండాలి. జై బాలయ్య" అని ముగించారు.

## 'ఆచార్య' ప్లేస్ లో 'బింబిసార' ఫిక్స్ అయినట్టే!




కల్యాణ్ రామ్ హీరోగానే కాదు .. నిర్మాతగా కూడా కొన్ని సార్లు సాహసాలు చేస్తుంటాడు. అలాంటి సినిమాల జాబితాలోనే 'బింబిసార'ను చేర్చుకోవచ్చు. 40 కోట్ల బడ్జెట్ తో ఆయన నిర్మించిన సినిమా ఇది. ఈ సినిమాకి మల్లిడి వశిష్ట్ దర్శకుడిగా వ్యవహరించాడు. సోషియో ఫాంటసీ జోనర్లో నడిచే కథ ఇది. ఈ సినిమాలో ఒక బంచ్ లో కల్యాణ్ రామ్ 'బింబిసార'గా కనిపించనున్నాడు. ఆయన నుంచి వచ్చిన ఫస్టులుక్ అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. అలాగే పెద్దగా అనుభవం లేని దర్శకుడి చేతుల్లో ఆయన ఇంత పెద్ద ప్రాజెక్టను ఉంచడం ఆశ్చర్యపరిచింది.ఇక ఈ సినిమాను మొదలు పెడుతున్నట్టుగా .. షూటింగు నడుస్తున్నట్టుగా కల్యాణ్ రామ్ ఎక్కడా చెప్పలేదు. అందువలన అప్ డేట్స్ రాలేదు. చాలా వరకూ సినిమా పూర్తయిన తరువాత పోస్టర్స్ పట్టుకునే ఆయన ఎంట్రీ ఇచ్చాడు. దాంతో ఒక్కసారిగా అందరూ షాక్ అయ్యారు. ఇంత పెద్ద ప్రాజెక్టు ఎప్పుడు మొదలుపెట్టారు? ఎలా పూర్తి చేశారు? అనేది హాట్ టాపిక్ గా మారిపోయింది. ఈ సినిమాలో కేథరిన్ .. సంయుక్త మీనన్ కథానాయికలుగా అలరించనున్నారు. తెలుగులో సంయుక్త మీనన్ చేసిన మొదటి సినిమా ఇదే.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ సినిమా క్రిస్మస్ బరిలో దిగనున్నట్టుగా వార్తలు వచ్చాయి. కానీ అప్పటికి ఇంకా పనులు పూర్తి కాకపోవడం వలన అలాంటి ప్రయత్నాలేవీ జరగలేదు. ఇక ఇప్పుడు ఈ సినిమాను ఇబ్రవరి 4వ తేదీన విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ దిశగానే పనులు జరుగుతున్నాయని అంటున్నారు. నిజానికి ఈ తేదీన చిరంజీవి – కొరటాల 'ఆచార్య' రావలసింది. కానీ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వలన ఏప్రిల్ 1వ తేదీకి ఈ సినిమాను వాయిదా వేశారు. ఇక ఆ రోజున ప్లాన్ చేసిన 'సర్కారువారి పాట' కూడా దాదాపు వాయిదా పడినట్టే. 'బింబిసార'ను కూడా రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఒక భాగాన్ని ఫిబ్రవరి 4వ తేదీన విడుదల చేయనున్నారన్నమాట. మొదటి భాగం విడుదలైన తరువాతనే సెకండ్ పార్టును మొదలు పెడతారని అంటున్నారు. కల్యాణ్ రామ్ తన కెరియర్ లోనే తొలిసారిగా చారిత్రక నేపథ్యం కలిగిన కథను టచ్ చేస్తున్నాడు. డిఫరెంట్ లుక్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇక భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మించాడు. అంతా కూడా కల్యాణ్ రామ్ ఇంత బరువును భుజాన కెత్తుకోవడం అంత తేలికైన విషయమేం కాదు అనే అంటున్నారు. మరి ఆయన ప్రయోగాన్ని ప్రేక్షకులు ఎంతవరకూ సక్సెస్ చేస్తారనేది చూడాలి.

## ఓటీటీ గూటికే అక్కినేని హీరో సినిమా!

అక్కినేని ఫ్యామిలీ నుంచి నాగార్జున తరువాత వచ్చిన హీరో సుమంత్. ఫిజిక్ పరంగా .. యాక్టింగ్ పరంగా సుమంత్ కి వంకబెట్టవలసిన అవసరం లేదు. అయితే ఎందుకో ఆయనకి పెద్దగా హిట్లు పడలేదు. 'సత్యం' .. 'గోదావరి' వంటి సినిమాలు తప్ప ఆయన కెరియర్లో చెప్పుకోదగిన సినిమాలు కనిపించవు. ఇక సుమంత్ కూడా వరుస సినిమాలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టుగా అనిపించదు. చకచకా సినిమాలు చేయాలనే ఆత్రుత ఆయనలో కనబడదు.అక్కినేని ఫ్యామిలీలోని మిగతా హీరోల సినిమాల్లోను కనిపించడానికి పెద్దగా ఆసక్తిని చూపనట్టు తెలిసిపోతూనే ఉంటుంది. ఈ సినిమా మీరు చేయాలి అని చెప్పేసి వెళితే చేస్తాడు .. లేదంటే లేదు. ఇక ఇతర సినిమాల సినిమాల ఫంక్షన్స్ లో ఆయన కనిపించడు. అలాగే తన సినిమాలను గురించి కూడా ఎక్కడా ఎక్కువగా మాట్లాడడు. సైలెంట్ గా ఆయన తన పని తాను చేసుకుపోతుంటాడు అంతే. ఈ మధ్య కాలంలో కూడా ఆయనకి హిట్ ఇచ్చిన సినిమాలేవీ లైన్ మీద కనిపించవు.కొంతకాలం క్రితం ఆయన 'మళ్లీ మొదలైంది' అనే ఒక సినిమా చేశాడు. రాజశేఖర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహించాడు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించిన ఈ సినిమా సరైన విడుదల తేదీ కోసం వెయిట్ చేస్తుందేమోనని అనుకున్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వలన ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చేస్తోంది. జీ 5 వారు ఈ సినిమా స్క్రీనింగ్ హక్కులను సొంతం చేసుకున్నారు. వచ్చేనెలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ కి రెడీ చేస్తున్నారు. విడాకులు తీసుకున్న కథానాయకుడు .. ఆ కేసును వాదించే న్యాయవాదితో ప్రేమలో పడితే ఎలా ఉంటుందనేదే ఈ సినిమా కథ. ఈ సినిమాలో సుమంత్ సరసన నాయికలుగా నైనా గంగూలీ .. వర్షిణి సౌందరరాజన్ కనిపించనున్నారు. ఒక కీలకమైన పాత్రలో సుహాసిని నటించగా ఇతర ముఖ్యమైన పాత్రల్లో పోసాని పృథ్వీ .. మంజుల ఘట్టమనేని .. వెన్నెల కిశోర్ కనిపించనున్నారు. మరి ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై ఈ సినిమా ఎలాంటి రిజల్టును రాబడుతుందో చూడాలి.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989